TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితి" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య   సంపుటి 1   సంచిక 182   నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ .   ఆదివారం 31 మే 2026   వెల 4:00

# వరి కాదు.. వాణిజ్య పంటల వైపు

# రైతన్న అడుగులు..!

- కేంద్రం కొత్త వ్యూహం.. తెలంగాణ రైతుపై ప్రయోగమా..?
- 25 లక్షల ఎకరాల్లో వరి తగ్గింపు లక్ష్యం.. సాధ్యాసాధ్యాలపై పెద్ద చర్చ
- తెలంగాణలో వరి సాగు తగ్గింపుపై కేంద్రం దృష్టి
- పప్పుధాన్యాలు, నూనెగింజలు, వాణిజ్య పంటల వైపు మళ్లించే ప్రయత్నం
- రైతుకు గిట్టుబాటు ధర, కొనుగోలు హామీపై స్పష్టత లేదు.
- సాగునీటి ప్రాజెక్టులతో పెరిగిన వరి ఉత్పత్తే ఇప్పుడు సమస్యగా మారిందా..?
- రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై రైతాంగంలో ఆసక్తి
- మార్కెట్ లేకుండా వాణిజ్య పంటలు రైతుకు మళ్లీ నష్టాలేనా..?




**తెలంగాణ బ్యూరో, మే 30 (నిజాయితి):**
తెలంగాణలో భారీగా పెరిగిన వరి సాగుపై కేంద్ర ప్రభుత్వం కొత్త వ్యూహంతో ముందుకు సాగుతోందని తెలుస్తోంది. రాష్ట్రంలో సుమారు 70 లక్షల ఎకరాల్లో సాగవుతున్న వరిని దాదాపు 25 లక్షల ఎకరాల మేర తగ్గించి రైతులను వాణిజ్య పంటల వైపు మళ్లించాలనే ఆలోచన కేంద్ర స్థాయిలో జరుగుతున్నట్లు వ్యవసాయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రస్తుతం సాగైనా వారిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసే ప్రక్రియలోనూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అలసత్వాన్ని చూపడం పట్ల రైతులు కూడా ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయాలా అన్న ఆలోచనలో ఉన్నారు. ఇప్పటికే సాగు చేసిన మొక్కజొన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం సరైన సమయంలో కొనుగోలు చేయక అకాల వర్షానికి తడిసి పోతున్న పరిస్థితి ఏర్పడింది ఫలితంగా రెక్కలు ముక్కలు చేసుకొని పండించిన పంటను తీరా అమ్ముకునే అవకాశం కూడా లేకపోయిందని రైతన్న దిగాలు చెందుతున్న పరిస్థితి.

వరి స్థానంలో పప్పుధాన్యాలు, నూనెగింజలు, సోయాబీన్, ఆయిల్‌పామ్, ఉద్యాన పంటలు, ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కేంద్రం సూచిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ మార్పు నిజంగా రైతుకు మేలు చేస్తుందా..? లేక మరో వ్యవసాయ సంక్షోభానికి నాంది పలుకుతుందా..? అన్న ప్రశ్న ఇప్పుడు తెలంగాణ రైతాంగాన్ని ఆలోచనలో పడేసింది.

### తెలంగాణలో ఎందుకు పెరిగింది వరి..?

ఒకప్పుడు వర్షాధార వ్యవసాయంతో కష్టాల్లో ఉన్న తెలంగాణ రైతు, రాష్ట్ర ఏర్పాటు తర్వాత సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల పునరుద్ధరణ, 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలతో వరి సాగు భారీగా పెరిగింది.

క్రిష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లోని జూరాల, నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్, నాగార్జున సాగర్, కాళేశ్వరం, కల్వకుర్తి ఎత్తిపోతల, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ వంటి ప్రాజెక్టులతో లక్షల ఎకరాలకు నీరు అందడంతో రైతులు భద్రమైన ప్రధాన పంటగా వరినే ఎంచుకున్నారు. మార్కెట్ అనిశ్చితి తక్కువగా ఉండటం, ప్రభుత్వ కొనుగోళ్లు ఉండటం కూడా ఇందుకు కారణమయ్యాయి. ఫలితంగా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధిక ధాన్యం ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో ఒకటిగా ఎదిగింది. ఒకప్పుడు బియ్యం కోసం ఇతర రాష్ట్రాలపై ఆధారపడిన తెలంగాణ ఇప్పుడు కేంద్ర గోదాములను నింపే స్థాయికి చేరింది.

### ఇప్పుడు ఎందుకు మారింది..?

కేంద్ర వర్గాలు చెబుతున్న ప్రధాన కారణం. ధాన్యం నిల్వల భారం. దేశవ్యాప్తంగా ఇప్పటికే ఎఫ్‌సీఐ గోదాముల్లో భారీగా బియ్యం నిల్వలు ఉన్నాయని, కొనుగోలు-నిల్వ ఖర్చులు పెరుగుతున్నాయని కేంద్రం భావిస్తోంది. అదే సమయంలో దేశంలో పప్పుధాన్యాలు, వంటనూనెల దిగుమతులు పెరుగుతున్నాయి. విదేశాలపై ఆధారపడకుండా దేశీయ ఉత్పత్తి పెంచాలంటే రైతులను ఆయిల్‌సీడ్స్, పప్పు పంటల వైపు మళ్లించాల్సిందేనని కేంద్రం వాదిస్తోంది. ఆలోచన పరంగా ఇది సరైనదేనని వ్యవసాయ నిపుణులు చెబుతున్నా... అమలు విధానంపైనే అసలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### సాధ్యమా..? అసాధ్యమా..?

వ్యవసాయం కేవలం ప్రభుత్వ ఆదేశాలతో మారిపోదని నిపుణులు చెబుతున్నారు. రైతు ఏ పంట వేయాలన్నది మూడు అంశాలపై ఆధారపడి ఉంటుంది. నీటి లభ్యత, మార్కెట్ భరోసా, గిట్టుబాటు ధర వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. వరి విషయంలో ఈ మూడు అంశాల్లో రైతుకు ఒక రకమైన నమ్మకం ఏర్పడింది. కానీ ప్రత్యామ్నాయ పంటల విషయంలో అదే భరోసా ఇప్పటికీ కనిపించడం లేదు.

### మార్కెట్ లేకుంటే రైతు ఏమవుతాడు..?

గతంలో పసుపు, టమాటా, మిర్చి, పత్తి, సోయాబీన్ పంటల్లో ధరలు ఒక్కసారిగా కుప్పకూలి రైతులు తీవ్ర నష్టాలు చవిచూసిన సందర్భాలు ఉన్నాయి. వాణిజ్య పంటలకు అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం ఎక్కువ. ధరలు ఒక్కసారిగా పడిపోతే రైతు పూర్తిగా నష్టపోతాడు. వరికి కనీసం కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర అనే భరోసా ఉంది. అదే ప్రత్యామ్నాయ పంటల్లో కనిపించడం లేదని రైతులు అంటున్నారు.

### కేంద్రం చెప్పేది ఒకటి... రైతు అడిగేది మరోటి..!

పంట మార్పిడికి ముందు గిట్టుబాటు ధర హామీ,
కొనుగోలు బాధ్యతపై హామీ, పంట నిల్వ వాటి సదుపాయాలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయా..? ఎగుమతి మార్కెట్ ఎలా ఉంటుంది..? పంట నష్టపోతే పరిహారం ఉంటుందా అనే సందేహాలు రైతుల్లో వ్యక్తం అవుతున్నాయి ఈ ప్రశ్నలకు స్పష్టత ఇవ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కొంతమంది వ్యవసాయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం... దేశంలో వరి ఉత్పత్తి ఎక్కువగా పెరిగిన రాష్ట్రాల్లో తెలంగాణ ముందుండటంతో ఇప్పుడు కేంద్రం దృష్టి ప్రత్యేకంగా ఈ రాష్ట్రంపై పడింది. ఒకవైపు "దేశానికి అన్నం పెట్టే తెలంగాణ" అని ప్రశంసిస్తూ... మరోవైపు "వరి తగ్గించండి" అని చెప్పడం రైతుల్లో అసంతృప్తికి దారితీస్తోంది.

### రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుంది..?

రైతు సంక్షేమమే ప్రధానమని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సూచనలపై ఎలాంటి వైఖరి తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. రైతులను బలవంతంగా పంటల మార్పిడికి ఒత్తిడి చేస్తారా లేక మార్కెట్ భరోసా కల్పించి స్వచ్ఛందంగా మార్పు తీసుకువస్తారా అన్నది వేచి చూడాల్సి ఉంది. వరి నుంచి వాణిజ్య పంటల వైపు మార్పు అనే ఆలోచన కొత్తది కాదు. కానీ రైతుకు పూర్తి భరోసా, మార్కెట్ రక్షణ, గిట్టుబాటు ధర, ప్రాసెసింగ్ సదుపాయాలు లేకుండా అమలు చేస్తే అది మరో వ్యవసాయ సంక్షోభానికి దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పంట మార్పుమంటే ముందు రైతు భవిష్యత్తుకు హామీ ఇవ్వాలి" అన్నదే ఇప్పుడు తెలంగాణ రైతాంగం నుంచి వినిపిస్తున్న ప్రధాన స్వరం.

# తల్లి, శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం

- పోషకాహార లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి .
- గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలి.
- "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ .

**నాగర్‌కర్నూల్, మే 30 (నిజాయితి):**
తల్లి, శిశు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, నమోదు వివరాలు తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ వారికి అవసరమైన పోషకాహారం, వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్నారుల ఎదుగుదల, బరువు, ఎత్తు వంటి వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేసి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పోషకాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

గర్భిణీలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలింతలు, గర్భిణీలు పోషకాహారంపై అవగాహన పెంపొందించుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సందర్శన సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులు, హాజరు పట్టికలు, గుడ్లు, పోషకాహార నిల్వలు, పంపిణీ విధానాలను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్రానికి వచ్చిన గర్భిణీలు, బాలింతలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లి, శిశు ఆరోగ్యంపై మరింత





అవగాహన కల్పిస్తూ ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన సైబర్ క్రైం ఇన్స్‌స్పెక్టర్



**హైదరాబాద్, మే 30 (నిజాయితి):**
సైబర్ నేరం కేసులో నేరస్థుడి నుంచి లంచం తీసుకుంటూ ఇన్స్‌స్పెక్టర్ శనివారం ఎసిబికి చిక్కాడు. టిజి సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో బాతుల మహేందర్ ఇన్స్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఓ సైబర్ నేరం కేసులో నిందితుడిని పట్టుకున్నాడు. ఈ కేసులో అతడి కుటుంబ సభ్యులు, స్నేహితుల పాత్ర ఉందని, తనకు డబ్బులు ఇవ్వాలని లేకుంటే వారిని కూడా కేసులో ఇరికిస్తానని బెదిరించాడు. వారి పేర్లు కేసులో చేర్చకుండా ఉండేందుకు బాధితుడు ఇన్స్‌స్పెక్టర్ మహేందర్‌తో రూ. 9లక్షలకు ఒప్పందం చేసుకున్నాడు. దీనిలో భాగంగా గతంలో రూ. 5లక్షలు ఇచ్చాడు. మిగతా రూ. 4లక్షలు ఇవ్వకపోవడంతో బాధితుడికి ఫోన్ చేసి ఇన్స్‌స్పెక్టర్ మహేందర్ బెదిరింపులకు గురిచేస్తున్నాడు. మిగతా డబ్బులు ఇవ్వకుంటే మీ కుటుంబ సభ్యులు, స్నేహితులను కేసులో చేర్చుతానని బెదిరించాడు.

డబ్బుల కోసం ఇన్స్‌స్పెక్టర్ ఫోన్ చేసి టార్చర్ పెడుతుండడంతో బాధితుడు ఎసిబి అధికారులకు సమాచారం ఇచ్చాడు. వారి సూచనల మేరకు ఇన్స్‌స్పెక్టర్ మహేందర్‌కు రూ. 4లక్షలు ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తర్వాత నిర్వహించిన కెమికల్ పరీక్షలో పాజిటివ్ రావడంతో అరెస్టు చేసి నాంపల్లిలోని ఎసిబి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు ఇన్స్‌స్పెక్టర్ మహేందర్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా, లంచం తీసుకుంటూ పట్టుబడిన ఇన్స్‌స్పెక్టర్ ఇంట్లో సోదాలు చేసిన ఎసిబి అధికారులు రూ. 12లక్షల నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

నిజాలను నిర్భయంగా
ప్రజల ముందుకు తీసుకు వెళ్లే
తెలుగు దినపత్రికతో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని
జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
9441946907

ఆదివారం
మే 31, 2026
TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచకుంటే సమ్మె చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక




**కుత్బుల్లాపూర్, మే 30 (నిజాయితీ):** తెలంగాణ మున్సిపల్ స్టాప్& కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపల్ సంఘం అధ్యక్షులు కామ్రేడ్ వి హరినాథ్ రావు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ జోన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఏసురత్నం, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర సచివాలయంలో కనీస వేతనాలు 20వేల రూపాయలు అమలు చేస్తున్నామని ప్రకటించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినటువంటి కనీస వేతనాలు మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపల్ మరియు గ్రామ పరిధిలో ఉన్నటువంటి పరిశ్రమలలో పనిచేసేటువంటి కార్మికులకు మాత్రమే ఆయన ప్రకటించిన వేతనాలు అమలవుతాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే అటువంటి కార్మికులకు పెంచకుండా పరిశ్రమలలో పనిచేసేటువంటి కార్మికులకు యజమాన్యాలు ఇచ్చే జీతాలను ప్రభుత్వం నుండి ఇస్తున్నట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సమస్యలల్లో పనిచేసే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి. పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలి.

రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసేటువంటి కార్మికులకు కనీస వేతనం అనుస్కిల్డ్ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కార్మికులను నాలుగు విభాగాలుగా విభజించడం జరిగింది హై స్కిల్డ్ కార్మికులకు 39వేల రూపాయలు అమలు చేయాలి.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపాలిటీలను కార్పొరేషన్ లో వీలినం చేయడం జరిగింది. కార్మికులకు జిహెచ్ఎంసి పరిధిలో పనిచేసేటువంటి కార్మికులకు ఏ వేతనాలు ఇస్తున్నారో సిఎంసి ఏర్పాటు అయినప్పటి నుండి ఏరియర్స్ తో పాటు కార్మికులకు వేతనాలు ఇవ్వాలి. మున్సిపల్ కార్మికులు 2016లో సమ్మె చేసిన సందర్భంలో అధికారులు చర్చలు జరిపి కార్మికులకు క్యాజువల్ లీవులు 15 మరియు జాతీయ పండుగ సెలవులు 8 అమలు చేస్తామని సర్క్యులర్ ఇవ్వడం జరిగింది. ఇచ్చినటువంటి సర్కిల్ ఎవరు నేటికీ 10 సంవత్సరాలు అయినా కూడా కార్మికులకు సెలవులు అమలు చేయకపోవడం మరి దారుణం. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ సెలవులని అమలు చేయాలని మండిపడ్డారు.

పెరుగుతున్నటువంటి జనాభాకు మరియు బస్తీలకు అనుగుణంగా కార్మిక సిబ్బందిని పెంచాలని అన్నారు.కార్మికులపై పనిభారం పెరిగి అనారోగ్యాలకు గురవుతున్నారు. కార్మికులు ప్రమాదవశాస్తూ మరణిస్తే 25 లక్షల ఇవ్వాలని మరియు దాన సంస్కరణలు ఖర్చులు 30 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. మరణించినటువంటి కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. కార్మికులకు పనిముట్లు ఇవ్వకుండా కార్మికులే డబ్బులు పెట్టుకొని చీపురు కట్టలు కొని పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్నారు. వెంటనే కార్మికులందరికీ పనిముట్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపల్ సంఘం గౌరవ అధ్యక్షులు డి రాములు, బాబు, యాదయ్య,దస్తగిరి, ప్రకాష్, కమలమ్మ, నీలమ్మ, హసీనా బేగం, పి.లక్ష్మి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యం

● గ్రామీణాభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ● వరి కొనుగోలు కేంద్రాల తనిఖీ. ● రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి. ● ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన. ● ఉప్పునుంతల మండలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై క్షేత్రస్థాయి పరిశీలన.
● జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్.



**నాగర్‌కర్నూల్, మే 30 (నిజాయితీ):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు.

శనివారం ఉదయం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలను సందర్శించిన కలెక్టర్ వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించారు. ముందుగా మామిళ్ళపల్లి గ్రామంలోని చెరువు కట్టపై కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి, పనుల నాణ్యత, కార్మికుల హాజరు, వేతనాల చెల్లింపులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణాల పురోగతి, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులో పూర్తి చేసి అర్హులైన కుటుంబాలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న జనాభా గణన ప్రక్రియను కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనలో జనాభా గణాంకాలు కీలకమని సిబ్బందికి సూచించారు. జూన్ 1వ తేదీ నాటికి జిల్లాలో మొదటి విడత జనగణన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

తదనంతరం మామిళ్ళపల్లి, లక్ష్మాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకం, చెల్లింపుల విధానంపై వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించడంతో పాటు రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

వరి కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు, నిల్వ ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు తమ పంటకు గిట్టుబాటు ధర పొందేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ఎంపిక చేసిన మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలని సూచించారు.

అంతకుముందు మామిళ్ళపల్లి గ్రామంలోని పురాతన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యతపై ఆలయ అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన తదితర అంశాలపై ఆరా తీశారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌లు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా నిర్మాణాలు పూర్తి చేయండి.

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నాగర్‌కర్నూల్, మే 30 (నిజాయితీ):** పాఠశాలల పునఃప్రారంభం నాటికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనాల నిర్మాణ పనులను పూర్తిచేసి విద్యార్థుల వినియోగానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలంలోని పోల్కంపల్లి, వంగూరు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనాల పనులను శనివారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా పాఠశాల భవన నిర్మాణం, తరగతి గదులు, లైబ్రరీ, ఆటస్థలాలు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వసతులు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటును పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనుల పురోగతిని ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్మిస్తున్న ఈ విద్యాసంస్థల్లో ప్రతి నిర్మాణం నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ సామగ్రి నాణ్యత, భవనాల భద్రతా ప్రమాణాలు, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా తరగతి గదుల రూపకల్పన వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా అన్ని వసతులు కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా అత్యాధునిక విద్యా వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోందన్నారు.

పాఠశాలల పునఃప్రారంభ సమయానికి నిర్మాణ పనులు పూర్తికాకపోతే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్న కలెక్టర్, మిగిలిన పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రారంభం నాటికి అన్ని తరగతి గదులు, లైబ్రరీ, ఆటస్థలాలు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

నిర్మాణ పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన విద్యా వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

అనంతరం నిర్మాణ ప్రదేశంలో పనిచేస్తున్న అధికారులతో సమావేశమై పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి పాఠశాలలను విద్యార్థుల వినియోగానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ కుమార్, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులే ప్రభుత్వ లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నాగర్‌కర్నూల్, మే 30 (నిజాయితీ):** అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జూన్ నెలాఖరులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల స్థితిగతులను శాఖల వారీగా సమీక్షించారు.

ప్రభుత్వ పాఠశాల భవనాల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రహదారి అభివృద్ధి పనులు, డ్రైనేజీ నిర్మాణాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం, తాగునీటి సౌకర్యాల కల్పన, విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి తదితర కార్యక్రమాల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూడ కొండారెడ్డిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, ఈ నేపథ్యంలో గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎటువంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణ పనులన్నీ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా పర్యవేక్షించాలని, నాసిరకం పనులకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వవద్దని హెచ్చరించారు.

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ఆ దిశగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, శాఖల మధ్య సమన్వయం లోపించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, గడువులోపు పూర్తి కాని పనులపై సంబంధిత అధికారుల బాధ్యతను నిర్ధారిస్తామని, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొండారెడ్డిపల్లిని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, కేవీ నరసింహారెడ్డి, అదనపు కలెక్టర్ దేవ సహాయం, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి రాజేశ్వరి ,వివిధ జిల్లా , నియోజకవర్గం,మండల స్థాయి శాఖల అధికారులు, ఇంజినీరింగ్ విభాగాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలం... బయట నిద్ర.. జనగామలో భారీ దొంగతనం...

# వృద్ధురాలి మెడలో 5 తులాల బంగారం అపహరణ!



**దేవరుప్పుల, మే 30 (నిజాయితీ):** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున భారీ దొంగతనం జరిగింది. కప్పరి యాదమ్మ అనే వృద్ధురాలి ఇంటిపై పడ్డ గుర్తుతెలియని దొంగ, ఆమె మెడలోని సుమారు 5 తులాల బంగారు గొలుసుతో పాటు నగదును లాక్కొని పరారయ్యాడు. దొంగతనం అనంతరం పారిపోయే క్రమంలో నిందితుడు కంగారులో తను వచ్చిన బైక్‌ను, చెప్పులను ఘటనా స్థలంలోనే వదిలివెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు వాహనం నెంబర్ ఆధారంగా క్లూస్ సేకరిస్తూ నిందితుడి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు

TGTEL/25/A3750
... నిజమే ...
# నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
ఆదివారం
మే 31, 2026


# బాలికలలో నాయకత్వ లక్షణాలు అవసరం.

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్‌కర్నూల్, మే 30 (నిజాయితీ):** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా మహిళా వారోత్సవాల ముగింపు, స్నేహ కిషోర బాలికలు నిర్వహించినమాక్ పార్లమెంట్ ఎంతగానో ఆకట్టుకుంది.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మే 25 నుండి 30వ తేదీ వరకు నిర్వహించిన మహిళా వారోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి.

ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్నేహ కిషోర బాలికల సంఘాల ప్రతినిధుల మాక్ పార్లమెంట్, అవగాహన సదస్సు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినుల ప్రతిభను ప్రశంసిస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన డి ఆర్ డి ఏ అధికారులకు అభినందనలు తెలిపారు.

ప్రజావాణి సమావేశ మందిరం అంతా విద్యార్థినుల ఉత్సాహభరిత ప్రసంగాలు, చర్చలతో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వాతావరణాన్ని తలపించింది.

ఈ మాక్ పార్లమెంట్ ప్రత్యేక ఆకర్షణగా బాలికలు వివిధ రాజ్యాంగ పదవులను స్వయంగా నిర్వహించడం విజయవంతంగా నిలిచింది. రాష్ట్రపతిగా జ్ఞానేశ్వరి బాధ్యతలు స్వీకరించగా, లోక్‌సభ స్పీకర్‌గా యమున సభను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రధానమంత్రిగా నందిని ప్రభుత్వ పక్ష చర్చలను ముందుండి నడిపించగా, లోక్‌సభ ప్రతిపక్ష నాయకురాలిగా నిఖిత ప్రభుత్వ విధానాలపై సూటిగా ప్రశ్నలు సంధించారు. డిప్యూటీ స్పీకర్‌గా ప్రియాంక సభా నియమాలను పాటింపజేస్తూ చర్చలను సమన్వయం చేశారు.

అలాగే వివిధ శాఖల మంత్రుల పాత్రల్లో ఇతర స్నేహ కిషోర బాలికలు పాల్గొని, హోమ్, ఆరోగ్యం, విద్య, గ్రామీణ అభివృద్ధి, మహిళా భద్రత, బాల్య వివాహాల నివారణ, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై చర్చలు నిర్వహించారు.

ప్రతి అంశంపై విద్యార్థినులు తమ అభిప్రాయాలను స్పష్టంగా, ధైర్యంగా వ్యక్తం చేయడం విశేషంగా నిలిచింది. సభలో ప్రశ్నోత్తరాల సెషన్‌లో కూడా వారు చురుకుగా పాల్గొని సమస్యలకు పరిష్కార సూచనలు ప్రతిపాదించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ...., మహిళా వారోత్సవాల ప్రధాన లక్ష్యం బాలికల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, వారికి స్వీయ అవగాహన కల్పించడం అని తెలిపారు.

బాలికలు చిన్న వయస్సులోనే ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకోవడం భవిష్యత్ నాయకత్వానికి బలమైన పునాది అవుతుందని కలెక్టర్ తెలిపారు. బాలికలు వాక్చాతుర్యంతో నిర్భయంగా మాట్లాడడం ఒక వేదిక అవసరమని, ఇలాంటి వేదికల ద్వారా బాలికల సృజనాత్మకత సమయస్ఫూర్తి మంచి నాయకత్వ లక్షణాలు వాక్చాతుర్యం వంటి ప్రతిభ లు వస్తుంటాయని కలెక్టర్ తెలిపారు స్నేహ కిషోర బాలికల సంఘాల ద్వారా విద్యార్థినులు సామాజిక సమస్యలను గుర్తించి వాటిపై చర్చించడం, నిర్ణయాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. మాక్ పార్లమెంట్ వంటి వేదికలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా ప్రజాస్వామ్య విలువలపై అవగాహనను పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని ప్రతి ఒక్కరు తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బాలికలు విద్యలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలని ఆయన సూచించారు. కుటుంబం మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు.

**కిషోర బాలికలకు సైకిళ్లు పంపిణీ**

కొంతమంది బాలికలు దూరప్రాంతాలకు బస్సులు లేకపోవడం చదువుకు దూరం అవుతున్నామని తెలపడంతో అందుకు కలెక్టర్ స్పందించి కిషోర బాలికలకు సైకిల్ లను అందజేయనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, అదనపు పీడీ రాజేశ్వరి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల నాయకులు, మహిళలు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు..

**నిర్మల్, మే 30 (నిజాయితీ):** నర్సాపూర్ (జి) మండలం గొల్లమాడ గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ సంధ్యారాణి పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్మికులతో కలియతిరిగి విధుల్లోని మురికి కాలువలను, పూడికను తొలగించి శుభ్రం చేయించారు. గ్రామంలో దోమల వ్యాప్తి, అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి చెత్త ట్రాక్టర్ ద్వారా డంపుయార్డ్ కు తరలించారు. గ్రామస్తుల ఆరోగ్య రక్షణ, పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా ఈ పరిశుద్ధ పనులు చేపడుతున్నట్లు సెక్రటరీ సంధ్యారాణి పేర్కొన్నారు.



# విద్యుత్ షాక్‌తో నాలుగు మూగజీవాల బలి

## కన్నీరుమున్నీరవుతున్న రైతు కుటుంబం



**గుర్రంపోడు, మే 30 (నిజాయితీ):** మండల పరిధిలోని ఆమలూరు గ్రామంలో శనివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గాలి దుమారం కారణంగా లైన్ కిందికి వరగడంతో , ఆ విద్యుత్ వైర్లు తగిలి ఒకేసారి నాలుగు ఆవులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి. మూగజీవాల మృతితో ఆమలూరు గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

ఘటన వివరాల్లోకి వెళ్తే...

ఆమలూరు గ్రామానికి చెందిన రైతు బొమ్ము బాల మల్లయ్య ప్రతిరోజూ లాగే శనివారం ఉదయం తన పశువులను మేత కొరకు గ్రామ శివారులోకి తోలుకెళ్లాడు. అయితే, అక్కడ అప్పటికే విద్యుత్ వైర్లు కిందికి ఒరిగి ఉన్నాయి. ఈ విషయాన్ని గమనించని ఆవులు మేత మేస్తూ ప్రమాదవశాత్తు ఆ కరెంట్ వైర్లకు తగిలాయి. హైవోల్టేజ్ విద్యుత్ సరఫరా అవుతుండటంతో క్షణాల వ్యవధిలోనే నాలుగు ఆవులు అక్కడికక్కడే కరెంట్ షాక్‌కు గురై విగతజీవులుగా పడిపోయాయి.

కళ్లముందే నాలుగు ఆవులు ప్రాణాలు విడవడం చూసి రైతు బొమ్ము బాల మల్లయ్య గుండె పగిలేలా రోదించాడు. తన జీవనాధారమైన పశువులు మృత్యువాత పడటంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. తనకు నష్టం వాటిల్లిందని, తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు కన్నీటిపర్యంతమయ్యాడు. విద్యుత్ వైర్లు కిందికి వరగడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానిక గ్రామస్తులు, రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సమాచారం అందుకున్న గ్రామ పెద్దలు, తోటి రైతులు ప్రమాద స్థలానికి చేరుకుని బాధిత రైతును పరామర్శించారు. నోరులేని మూగజీవాలను కోల్పోయిన పేద రైతు బాల మల్లయ్య కుటుంబానికి తక్షణమే పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎసిబికి పట్టుబడిన రిటైర్డ్ తహశీల్దార్‌కు జైలు శిక్ష



**ఖమ్మం, మే 30 (నిజాయితీ):** ఎసిబి దాడిలో పట్టుబడ్డ రిటైర్డ్ తహశీల్దార్‌కు రెండేళ్ల జైలు శిక్షను విధిస్తూ ఎసిబి కోర్టు న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. 2011లో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి తహశీల్దార్‌గా పని చేసిన గుండ్ల నరసింహారావు వ్యవసాయ భూమికి ఎన్‌ఓసీ జారీ చేయడానికి రూ.3 వేల లంచం అడిగారు. దీంతో బాధితుడు ఎసిబిని ఆశ్రయించాడు. అప్పటి ఎసిబి సీఐ వెంకటేశ్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి తహశీల్దార్‌ను అరెస్ట్ చేశారు. శుక్రవారం తహశీల్దార్‌కు వరంగల్ ఎసిబి కోర్టు జడ్జి కె.దేశ్‌పాండే రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించారు. ఈ ప్రాసిక్యూషన్‌కు ప్రస్తుత ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎసిబి డీఎస్పీ వై.రమేష్, సీఐ శేఖర్, ఈ కేసులో పీపీ జ్యోతిరెడ్డి, కోర్టు కానిస్టేబుల్ నరసింహారావు, తదితరులు సహకరించారు.


# గ్రీన్ వరల్డ్ ఆధ్వర్యంలో ఆహార పంపిణీ!






**సాలూరు, మే 30 (నిజాయితీ):** శనివారం సాలూరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు,నందమూరి వీరాభిమాని,గ్రీన్ వరల్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ సాలూరు ముఖ్య సభ్యులు సాలూరు లో ఎటువంటి సేవా కార్యక్రమాలు,దైవ సంబంధిత కార్యక్రమాలు అయినా సరే దాతగా ముందు వరసలో ఉండే వ్యక్తిగా,మంచి మనసున్న వ్యక్తి గా పేరు పొందారు.కరోనా సమయం లో ఎందరో సహాయ సహకారాలు అందించారు. ఉల్లి విజయభాస్కర్ ద్వితీయ కుమార్తె ఉల్లి దీక్షిత జన్మదినం సందర్భంగా సాలూరు ఫ్రెండ్స్ ఆద్వర్యంలో ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రీన్ వరల్డ్ సంస్థ ఆద్వర్యం లో రొట్టెలు,పండ్లు,శీతల పానీయాలను పంపిణీ చేశారు.

# రూ.5,500 కోట్ల విలువైన భూమిని కాపాడిన 'హైడ్రా'



**హైదరాబాద్, మే 30 (నిజాయితీ):** నగర శివార్లలోని గండిపేటలో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. కబ్జాదారుల చెరలో చిక్కుకున్న ముష్కిన్ చెరువును కాపాడింది. చెరువులో వెలసిన కబ్జాలను శనివారం 'హైడ్రా' కూల్చివేసి సుమారు రూ.5,500 కోట్ల విలువైన చెరువు భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసింది. గండిపేట్ మండల పరిధి నార్సింగిపుప్పాల్‌గూడ పరిధిలో 59.20 ఎకరాల్లో చారిత్రక ముష్కిన్ చెరువుకు ఉంది. హెచ్‌ఎండీఏ రికార్డుల ప్రకారం 52.20 ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది. ఇందులో ప్రభుత్వ శిఖం 20.23 ఎకరాలుగా గుర్తించారు. మిగతా భూమి అంతా ఎక్సాల్ పట్టా భూమి. నిబంధనల ప్రకారం ఇక్కడ ఎలాంటి నిర్మాణ కార్యక్రమాలను చేపట్టవద్దు. అయితే, హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో భూముల ధరలు ఆకాశన్నంటడంతో కబ్జాదారుల కన్ను ముష్కిన్ చెరువుపై పడింది. క్రమంగా కబ్జా చేసి చెరువును భారీగా కుదించారు. ఈ నేపథ్యంలోనే చెరువు అభివృద్ధి పేరుతో మెల్లిమెల్లిగా కబ్జాపర్వం సాగించారు. సీఎస్ఆర్ నిధులతో చెరువు అభివృద్ధి పనులను ఓ నిర్మాణ సంస్థ చేపట్టి బాహాటంగానే కబ్జాకు తెరలేపింది.

చెరువు మధ్యలో నుంచి కట్ట నిర్మించి దాదాపుగా 34.21 ఎకరాలు కొట్టేసే ప్రయత్నం చేసింది. పేదల పేరిట గుడిసెలు వేసి కొట్టేయాలని కొందరు బడా రియల్టర్లు కన్నేసి సెక్రెటేరియట్ స్థాయిలో పైరవీలు చేశారు. ఈ కబ్జాలపై స్థానికులు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదులు చేయగా, ఆయన ముష్కిన్ చెరువును సందర్శించి రికార్డులను పరిశీలించారు. సర్వే నిర్వహించి నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే దాదాపు 34.21 ఎకరాల భూమి కబ్జాదారుల చెరలో ఉన్నదన్న విషయం తేలడంతో రెండు నెలల క్రితమే కబ్జాదారులను ఖాళీ చేయాలని హైడ్రా కమిషనర్ ఆదేశించారు. కొందరు స్వచ్ఛందంగా ఖాళీ చేసి వెళ్లిపోయారు. శనివారం హైడ్రా అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి కబ్జాలను, చెరువు మధ్యలో నిర్మించిన కట్టను కూల్చివేసి 52.20 ఎకరాల చెరువును కాపాడి చుట్టూ ఫెన్సింగ్ వేశారు. చెరువు ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ధారించి చుట్టూ కంచెను నిర్మించారు. ఈ భూమి విలువ రూ.5,500 కోట్లు ఉంటుందని, చెరువు ఎఫ్‌టీఎల్‌తో పాటు మిగిలిన ప్రభుత్వ భూమిని కూడా కాపాడేందుకు చర్యలు చేపట్టామని హైడ్రా అధికారులు తెలిపారు.

# వ్యవసాయబావి నీటికుంటలో పడి యువకుడు మృతి.



**కొమరంబీమ్/ఆసిఫాబాద్, మే 30 (నిజాయితీ):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం పరిధిలోని మొగవెల్లి గ్రామంలో ఓ యువకుడు నీటి కుంటలో పడి మృతి చెందారు. కుటుంబికులు తెలిపిన వివరాలు ప్రకారం బండలగ్రామానికి చెందిన కొడప నరహరి శుక్రవారం ఉదయం 8గంటలకు బహిరభూమికి అని వెళ్లి గ్రామ సమీప ములోని వ్యవసాయ నీటి కుంటలో కాలు జారీ పడ్డారు. 24గంటలైన ఇంటికి రాకపోవడం తో గాలింపు చేపట్టాగా బావిలో విగత జీవిగా కనిపించారు. పోలీసులకు సమాచారం అందించారు..

ఆదివారం,
మే, 31, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# మే 31 నుంచి ధవళేశ్వరం కాలువలకు నీటి విడుదల




**తూర్పుగోదావరి జిల్లా:** నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగు నీటి సరఫరాపై కీలక నిర్ణయాలు తీసు కున్నారు. మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.

# 29 గ్రామాలు, 9 జోన్లు - భూసమీకరణలో సీఆర్డీఏ సంస్కరణలు

**అమరావతి, మే 30:** రాజధాని ప్రాంతంలో భూసమీకరణ పథకం (ఎల్‌పీఎస్)ను మరింత వేగంగా, పారద ర్శకంగా అమలు చేసేందుకు సీఆర్డీఏ వ్యూ హాత్మక నిర్ణయం తీసుకుంది. మొదటి విడతలో భూసమీకరణ పూర్తయిన 29 గ్రామాలను 9 జోన్లుగా విడదీసి ఒక్కో జోన్‌కు ఒక డిప్యూటీ కలెక్టర్ చొప్పున బాధ్యతలు అప్పగించింది. రెండో విడత ఎల్‌పీఎస్ గ్రామాలను 8 యూనిట్లుగా ఏర్పాటు చేసి అక్కడి పనులను పరుగులు పెట్టించనుంది.జోనల్ కార్యాలయా లకు సిబ్బంది కేటాయింపు: కొత్తగా ఏర్పాటు చేసిన జోనల్ కార్యాలయాల్లో పనిచేసేందుకు తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను తిరిగి సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఎన్నెస్పీ, ఆర్-1 జోన్, సీఆర్డీఏ ఎల్‌పీఎస్



విభాగాలతో పాటు గుంటూరు, పల్నాడు జిల్లా యంత్రాంగంతో సమన్వయం కోసం, భూసేకరణ వ్యవహారాల కోసం ప్రత్యేక అధికారిని నియమించారు.పర్యవేక్షణ పటిష్ఠం: రాజధాని అభివృద్ధి, ఎల్‌పీఎస్ ప్రక్రియ వేగం పెంచడం, రైతులకు నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో కమిషనర్ విజయరామరాజు ఈ మార్పులు చేశారు. ఇంజినీరింగ్, భూసమీకరణ, భూసేకరణ, అభివృద్ధి పనులు, రైతు సేవల విభాగాలకు వేర్వేరుగా ప్రత్యేకాధికారులను నియమించడంతో పర్యవేక్షణ వ్యవస్థ న్యం: రాజధాని విస్తరణలో భాగంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని 7 గ్రామాల్లో రెండో విడత భూసమీకరణ చేపట్టారు. మొదట్లో రైతుల అనుమానాలు తీర్చడంలో ఆలస్యం కావడంతో ఆశించిన మేర భూమి రాలేదు. దీంతో గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన 8 యూనిట్లకు 8 మంది ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లను నియమించారు. వారికి సరిపడా సిబ్బందిని ఇచ్చి ప్రతి రోజూ పురోగతి సమీక్షిస్తున్నారు. సమస్యలు వచ్చిన చోటే పరిష్కారం చూపే ఏర్పాటుతో పనులు ఊపందుకున్నాయి.

# ఏపీలో ప్రభుత్వ టీచర్లకు పండగే.. 11వేలమందికి ఊరట, కీలక నిర్ణయం!

**అమరావతి, మే 30:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ టీచర్లకు ఊరట దక్కేలా కీలక నిర్ణయం తీసుకోబోతు న్నట్లు తెలుస్తోంది. ఎంతోకాలంగా ఉపాధ్యా యులు కోరుతున్న విధంగా పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్‌ను అమలుచేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. మొత్తం 11వేలమందికి మేలు జరుగుతుందని చెబుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2002, 2003 నోటిఫికేషన్ల ద్వారా 2004 తర్వాత భర్తీ అయిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్) అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. టీచర్ల వినతుల్ని పరిశీలించిన ప్రభుత్వం దీనిపై సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఓపీఎస్‌కు సంబంధించిన ఫైల్ సీఎంవోకు పంపినట్లు తెలుస్తోంది.. ఇప్పటికే ప్రక్రియను ప్రారంభి




ంచారని చెబుతున్నారు. త్వరలోనే ఓపీఎస్‌పై అధికారిక ఉత్తర్వులు వస్తాయంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 సెప్టెంబరు 1 నుంచి సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) అమల్లోకి వచ్చింది. అయితే అంతకముందు ఉద్యోగాల్లో చేరిన వారికి మాత్రమే ఓపీఎస్ ( పాత పెన్షన్ స్కీం) విధానం అమలు చేస్తున్నా రు. అయితే గత కొంతకాలంగా సీపీఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. కానీ 2002, 2003 నోటిఫికేషన్ల ద్వారా దాదాపు 11 వేల మంది టీచర్లు ఉద్యోగాలు పొందగా.. కొన్ని కారణాలతో 2004 తర్వాత ఉద్యోగాల్లో చేరారు. అందుకే ఈ ఉపాధ్యాయులంతా సీపీఎస్ పరిధిలోకి వచ్చారు. తామంతా సీపీఎస్ అమలు కంటే ముందే విడుదలైన నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు వచ్చాయని.. తమకు ఓపీఎ స్ అమలు చేయాలని కోరుతున్నారు. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం 2002, 2003లో నోటిఫికేషన్లు విడుదల య్యాయనే అంశాన్ని ప్రామాణికంగా తీసుకుని పాత పెన్షన్ స్కీం అమలు చేయాలని నిర్ణయి ంచినట్లు తెలుస్తోంది. వీరందరికి సీపీఎస్ అమలు తేదీకంటే ముం దుగానే విడుదలైన నోటిఫికేషన్లద్వారా నియా మకాలు జరిగాయి. అందుకే 2002, 2003 నోటిఫికేషన్ల టీచర్లకు పాతపెన్షన్ విధానాన్ని వర్తింపజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 11వేల మంది టీచర్లకు ఓపీఎస్ అమలుకానుంది.. వారందరికి ఊరట దక్కనుంది. ఏపీ ప్రభుత్వం త్వరలోనే దీనిపై తుది నిర్ణయం తీసుకున్న తర్వాత అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశం ఉంది.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# డీఎస్సీ నిర్వహణపై ఆరోపణలు అవాస్తవం


**అమరావతి:** డీఎస్సీ నిర్వహణపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించినట్లు తెలిపారు. డీఎస్సీలో మెరిట్ ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేశామని ఆయన పేర్కొన్నారు. మొత్తం 16, 347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు వెల్లడించారు.ఈ నియామక ప్రక్రియకు రాష్ట్రవ్యాప్తంగా 3.36 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని శశిధర్ తెలిపారు. డీఎస్సీ నియామక ప్రక్రియపై 226 కేసులు దాఖలైనప్పటికీ, కేవలం 148 రోజుల్లోనే నియామకాలను పూర్తి చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. 154 టీసీఎస్ అయాన్ ) కేంద్రాల్లో విజయవంతంగా పరీక్షలను నిర్వహించినట్లు కోన శశిధర్ తెలిపారు.డీఎస్సీ ప్రశ్నాపత్రాన్ని ఎవరూ మానిప్యులేట్ చేయలేరని స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రం తయారీ నుంచి పరీక్ష నిర్వహణ వరకు పూర్తి స్థాయిలో భద్రతా




ప్రమాణాలను పాటించినట్లు వివరించారు. ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలను యాక్సెస్ చేసే అవకాశం కేవలం ఇద్దరు సీనియర్ అధికారులకు మాత్రమే ఉంటుందని తెలిపారు. క్వశ్చన్ బ్యాంక్ పాస్‌వర్డ్‌లు ప్రతిరోజూ మారుతూ ఉండటంతో భద్రత మరింత కఠినంగా ఉంటుందని చెప్పారు. ఆ ఇద్దరు అధికారులు మాత్రమే టీసీఎస్ (ఒజూ) సిస్టంలో ప్రశ్నలను అప్‌లోడ్ చేస్తారని, పరీక్ష రోజు ప్రశ్నాపత్రం జంబుల్డ్ రూపంలో అభ్యర్థులకు అందుతుందని పేర్కొన్నారు. ప్రశ్నలు ఎన్‌క్రిప్ట్ చేయబడిన విధంగా ఉంటాయని, వాటిని డీకోడ్ చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు.

# మహానాడు విజయవంతం.. నేతలు, కార్యకర్తలకు సీఎం చంద్రబాబు అభినందనలు

**అమరావతి, మే 30:**
హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయంపై టీడీపీ జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమం నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని పేర్కొన్నారు. మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణ టీడీపీ సీనియర్ నేత బక్కని నర్సింహులు చేసిన కొన్ని వ్యాఖ్యలు సరికావు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగు జాతి ఒక్కటే.. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు. టీడీపీ పుట్టిందే తెలంగాణ గడ్డపై, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. మహానాడులో ఆమోదించిన 33% మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని అన్నారు.



# బెబ్బులి రీ ఎంట్రీ - భయాందోళనలో ప్రజలు

**తూర్పుగోదావరి జిల్లా:** గడిచిన నాలుగు నెలలుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాసులను పెద్దపులి హడలెత్తిస్తోంది. దీంతో స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అటవీశాఖ అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా బెబ్బులిని బంధించలేకపోతున్నారు. ప్రతిసారి వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ అధికారులకు చుక్కలు చూపిస్తోంది. అంతేకాక మరోవైపు మళ్లీ దాడులు చేస్తూ భయాందోళనలకు గురి చేస్తోంది.ఇటీవల రాత్రి వేళల్లో పశువులపై దాడి చేస్తూ పోలవరం జిల్లాలో తిరుగుతూ కలకలం రేపుతోంది. ఇప్పటివరకు రాజమహేంద్రవరం అటవీ పరిధిలో సంచరించిన బెబ్బులి రూటు మార్చింది. తాజాగా మళ్లీ గంగవరం మండలంలోకి ప్రవేశించింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. శుక్రవారం నాడు ఏలేరు రిజర్వాయర్ బ్యాక్ వాటర్, ఆర్డీపురం పరిసరాల్లో సంచరించింది. గతంలో పులిని బంధించినపుడు దాని మెడకు రేడియో కాలర్ పరికరాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో బెబ్బులి ఎక్కడుందనే కచ్చిత వివరాలను తెలుసుకుంటున్నారు.వేములోవలో ప్రజలను అప్రమత్తం చేస్తున్న అటవీ అధికారులు ఈ



క్రమంలో సీసీఎఫ్ డాక్టర్ జ్యోతి, డీఎఫ్‌వో సునీల్ కుమార్, సబ్‌డీఎఫ్‌వోలు అనూష, వెంకట సుబ్బారెడ్డి, అనూష, రేంజర్ శ్రీనివాస రావు, పలువురు అటవీశాఖ సిబ్బందితో కలిసి ఏలేరు బ్యాక్‌వాటర్ పరిసరాల్లో పర్యటించారు. స్థానిక గ్రామాలైన ఆర్డీపురం, ఒడ్డిచెరువు, వేములోవ, పిడతమామిడి ప్రజలను అప్రమత్తం చేశారు. నాలుగు నెలల్లో 20 పశువులపై పెద్ద పులి దాడి చేసిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.రాత్రి, తెల్లవారుజాము సమయాల్లో ప్రజలు ఒంటరిగా అడవి వైపు వెళ్లవద్దని అధికారులు తెలిపారు. పశువులను బయటకు వదలొద్దని విజ్ఞప్తి చేశారు. బెబ్బులి దాడిలో మృతి చెందిన పశువులకు నష్టపరిహారం అందిస్తామని ప్రకటించారు. పులి కనిపించినా, విసర్జన అవశేషాలు, పులి పాదముద్రలు, పశువులపై దాడులు, అసాధారణ వన్యప్రాణి కదలికలు గమనించినా వెంటనే సమీప అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందిం చాలని చెప్పారు. నిర్ధారణలేని సమాచారాన్ని, వదంతులను ప్రచారం చేయవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.సురక్షితంగా బంధించే ందుకు చర్యలు : పాపికొండలు ప్రాంతంలో పులిని సురక్షితంగా బంధించేందుకు అటవీశాఖ పటిష్టచర్యలు తీసుకుందని రాజమహేంద్రవరం సర్కిల్ సీసీఎఫ్ డా.టి. జ్యోతి పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో వాతంగి, కొండలింగంపర్తి బీట్ ప్రాంతాల్లో పులి తొమ్మిది పశువులను చంపినట్టు సమాచారం అందిందని తెలిపారు. వెంటనే అటవీశాఖ అధికారులు పరిహారం అందజేశారని వివరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రధాన ముఖ్యఅటవీ సంరక్షణాధికారి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పరు.క్షేత్ర స్థాయిలో సమర్ధవంతమైన సమన్వయం, ప్రజల భద్రత, పులిని సురక్షితంగా బంధించేందుకు అవసరమైన ఆదేశాలు ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నారని డా.టి. జ్యోతి వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో బెబ్బులిని పట్టుకునేందుకు ప్రత్యేక రెస్క్యూ టీమ్‌లు రంగంలోకి దిగాయని చెప్పారు. వీలైనంత త్వరలో దానిని బంధిస్తామని డా.టి. జ్యోతి వివరించారు.మూడు సంవత్సరాల మగపులి : సుమారు మూడు సంవత్సరాల మగపులి 2026 జనవరిలో తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించిందని అధికారులు తెలిపారు. ఈ బెబ్బులిని ఫిబ్రవరి ఆరో తేదీన తూర్పుగోదావరి జిల్లా కూర్మాపురంలో సురక్షితంగా బంధించి, విశాఖలోని యానిమల్ రెస్క్యూ సెంటర్‌కు తరలించామని చెప్పారు. ఆవాస అనుకూలత, ఆహార లభ్యత, సంరక్షణ అవకాశాలపై శాస్త్రీయ అంచనాల ఆధారంగా కమిటీ ఏకగ్రీవంగా పులిని రంపచోడవరం డివిజన్ పరిధిలోని పాపికొండ జాతీయవనంలో విడుదల చేయాలని సిఫార్సు చేసిందని వివరించారు. ఈ మేరకు ఫిబ్రవరి నెల 14న దానికి నిరంతర పర్యవేక్షణ కోసం రేడియో కాలర్‌ను అమర్చి కొండమొదలు సమీపంలోని చేశామన్నారు. అప్పటి నుంచి పోలవరం జిల్లా ప్రజలను హడలెత్తిస్తుందని వెల్లడించారు.

# విశాఖకు రూ.1500 కోట్ల ప్రాజెక్టులు: ఎంపీ శ్రీభరత్

**విశాఖపట్నం:** కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించేందుకు దిశ సమావేశం ఒక మంచి వేదికగా నిలుస్తోందని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. దిశ సమావేశంలో 33 విభాగాలకు చెందిన అధికారులతో పలు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు.అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్న విశాఖపట్నాన్ని అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళున్నామని ఆయన పేర్కొన్నారు. అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద విశాఖకు రూ.1,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరైనట్లు వెల్లడించారు. మధురవాడ జోన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా, నగర నీటి పంపిణీ వ్యవస్థ బలోపేతం వంటి కీలక ప్రాజెక్టులు చేపడుతున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టుల పురోగతిపై దిశ సమావేశంలో సమీక్షించినట్లు తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖలో అభివృద్ధి పనులు మందగించాయని, అనేక కీలక ప్రాజెక్టులు పక్కనపెట్టబడటంతో వాటి వ్యయం ప్రస్తుతం భారీగా పెరిగిందని



శ్రీభరత్ విమర్శించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిన ప్రాజెక్టులను ఇప్పుడు కొత్త పథకాల ద్వారా తిరిగి వమారుతున్నాయని విశాఖ ఎంపీ శ్రీభరత్ ఖందుకు తీసుకువస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాలు కీలకంగా మారుతున్నాయని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. దిశ సమావేశంలో 33 విభాగాల అధికారులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారువిశాఖ నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కోసం మరో సారి అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద ప్రతిపా దనలు సమర్పిస్తున్నామని చెప్పారు. అలాగే విశాఖ బీచ్‌లలో లభించే ఖనిజ సంపదను త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ, దిశ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి అంశాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించామని, విశాఖ అంతర్జాతీయ గుర్తింపు పొందే దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశ సమావేశాలు నిర్వహించడం వల్ల అభివృద్ధి కార్యక్రమాల అమలులో మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని గణబాబు తెలిపారు.

# స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్రలో మంత్రి సంధ్యారాణి ప్రత్యేక కార్యక్రమాలు

**అమరావతి:** స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సాలూరు మెంటాడ వీధిలోని 1, 2 వార్డుల్లో కాలువలు, వీధుల పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమవుతూ వీధుల్లో అరుగులపై కూర్చొని మహిళలతో కలిసి కాఫీ తాగారు. ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంగా మంత్రి స్కూటర్‌పై కార్యక్రమ స్థలానికి చేరుకోవడం ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఖరీఫ్-2026 సీజన్‌కు రైతులకు భారీ ఎత్తున రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లాలో ఖరీఫ్ సాగుకు అవసరమైన 22,348 క్వింటాళ్ల వరి విత్తనాలను సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. ఇందులో 8,883 క్వింటాళ్ల వరి విత్తనాలను గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 50 శాతం రాయితీతో పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, పచ్చిరొట్ట



ఎరువుల విత్తనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 802 టార్పాలిన్లు, 14 ఆయిల్ ఇంజన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. సాలూరు నియోజకవర్గ రైతులకు 8,100గ్రామీణ కిట్లను కూడా పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు భూమిలో తేమ నిల్వ ఉండి, రైతుల ఆదాయం పెరగడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

5 | నిజాయితి
TGTEL/25/A3750 ... నిజమే ...
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
ఆదివారం, మే. 31, 2026



# భూమి, గాలి, సముద్రంలోనూ భవిష్యత్తులో యుద్ధాలు- ఆపరేషన్ సింధూర్ 2.0కి రెడీ: భారత ఆర్మీ చీఫ్



**న్యూ ఢిల్లీ :** జాతీయ సంకల్పాన్ని కచ్చితత్వంతో, దృఢ నిశ్చయంతో ఎలా వ్యక్తపరచవచ్చో 'ఆపరేషన్ సిందూర్' ఒక ప్రమాణాన్ని నెలకొల్పిందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. రెచ్చ గొట్టే చర్యలకు భారత్ ఇచ్చే ప్రతిస్పందనను ఆపరేషన్ సిందూర్ నిర్వచించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని ఖడక్‌వాస్లాలోని ఎన్‌డీఏలో జరిగిన 150వ కోర్సు పాసింగ్ అవు ట్ పరేడ్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు."ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది. తాత్కాలికంగా ఘర్ష ణలు ఆగిపోయాయి. ఒకవేళ ఆపరేషన్ సిం ధూర్ 2.0 జరిగితే దానికోసం దేశ త్రివిధ దళా లు పూర్తిగా సన్నద్ధమవుతున్నాయి. ప్రస్తుతం, మేము త్రివిధ దళాల మధ్య సమన్వయాన్ని పెంచుకోవడం, తదుపరి యుద్ధానికి సన్నద్ధం కావడంపై దృష్టి సారిస్తున్నాం. యుద్ధభూమి 24 గంటలూ పారదర్శకంగా ఉంటుంది. ప్రతి కదలిక అవతలి వారికి తెలిసిపోతుంది. అం దువల్ల దళాల మోహరింపు, వినియోగం, సరి హద్దు ప్రాంతాల్లోని దేశ సైనికులను, పౌరులను రక్షించడానికి అవసరమైన రక్షణ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. నేటి యుద్ధాలు సరిహద్దుల నుంచి రావు. ఆపరేషన్ సిందూర్ దేశ సంకల్పాన్ని, క్రమబద్ధమైన, కచ్చితమైన, ప్రయోజనాత్మకమైన ప్రతిస్పందనను అందించడంలో సాయుధ దళాల సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఈ ఆపరేషన్ సమీకృత ప్రణాళిక, రియల్ టైమ్ ఇంటెలిజెన్స్, కచ్చితమైన లక్ష్య నిర్దేశం, పటిష్టమైన రక్షణ, సురక్షితమైన కమ్యూనికేషన్లు, వివిధ రంగాల మధ్య సమన్వయం ప్రాముఖ్యతను తెలియజేసింది.-- జనరల్ ఉపేంద్ర ద్వివేది, భారత ఆర్మీ చీఫ్'భూమి, గాలి, సముద్రంలోనూ భవిష్యత్తులో యుద్ధాలు'భవిష్యత్ సంఘర్షణలు కేవలం సంప్రదాయ యుద్ధభూములకే పరిమితం కావని ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అభిప్రాయపడ్డారు. భూమి, గాలి, సముద్రం, అంతరిక్షం, సైబర్, విద్యుదయస్కాంత రంగాలలో కూడా యుద్ధాలు జరుగుతాయన్నారు. ఈ మార్పుల పట్ల భారత సైన్యానికి పూర్తి అవగాహన ఉందని స్పష్టం చేశారు. పరివర్తన దశాబ్దంలో భాగంగా తాము భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే శక్తిగా రూపాంతరం చెందుతున్నామని వెల్లడించారు. ఇందులో యువతరం పాత్ర కీలకమని అభిప్రాయపడ్డారు. ప్రతి జవాన్‌కు డ్రోన్ నడపడం తెలిసి ఉండాలని, అందుకు సంబంధించిన శిక్షణ అకాడమీ లలో, ట్రైనింగ్ సెంటర్లలో ఇస్తారని తెలిపారు. తాను గతేడాది డిసెంబర్‌లో ఎన్‌డీఏకి వచ్చిన ప్పుడు ఆర్మీ శిక్షణా బృందానికి వ్యక్తిగతంగా 4-6 పెద్ద డ్రోన్‌లు, సిమ్యులేటర్‌లను అందించానని గుర్తు చేసుకున్నారు. ఎందుకంటే క్యాడెట్లు ఇక్కడి నుంచి యుద్ధభూమికి వెళ్లినప్పుడు అక్కడ చాలా డ్రోన్‌లు ఉంటాయని, ఈ నైపుణ్యం నేర్చుకోకపోతే వాటిని అర్థం చేసుకోవడం వారికి చాలా కష్టమవుతుందన్నారు.సైనిక రంగంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుంది : ఆర్మీ చీఫ్అలాగే సైనిక రంగంలో ఏఐ ప్రాధాన్యతను ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వివరించారు. "కృత్రిమ మేధ ఎందుకు అవసరమో పరిశీలిద్దాం. నియంత్రణకు మించిన వనరులు ఉన్నప్పుడు వాటన్నింటినీ ఒకేసారి నిర్వహించలేం. రెండోది పరిశీలించడం (అబ్జర్వ్), దిశానిర్దేశం చేయడం (ఓరియంట్), నిర్ణయించడం (డిసైడ్), చర్య తీసుకోవడం (యాక్ట్ ) అనే ఓఓడీఏ సైకిల్ ఉంది. ఒకటి కంటే ఎక్కువ సైకిల్స్ ఒకేసారి పనిచేస్తున్నప్పుడు మీరు ఎలా స్పందిస్తారు?. అందువల్ల యుద్ధ వేగం చాలా ఎక్కువగా ఉన్నప్పుడు త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడానికి మీ వనరులలోనే అదనపు మద్దతు అవసరం. ఈ ప్రత్యేక మనకు ఎస్-ఎల్ఎంలు, ఎల్ఎల్ఎంలు ఉన్నా యి. ఈ రెండూ మనం వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడతాయి. వనరుల హేతుబద్ధీకరణ, వినియోగం వంటివి నేటి ప్రపంచంలో చాలా వేగంగా జరుగుతున్నాయి. యుద్ధంలో అనేక డ్రోన్లను వాడుతున్నారు. అందుకే డ్రోన్లను ఎదుర్కొనే పరికరాలు అవసరం. యుద్ధ భూమిలో ఉన్న వనరులు అపారమైనవి. అటువంటి వనరులను నిర్వహించడానికి మీకు ఒక రకమైన ఆటోమేషన్ అవసరం. అందుకే సైనిక రంగంలో కృత్రిమ మేధ చాలా కీలక పాత్ర పోషిస్తుంది." అని ద్వివేది అభిప్రాయపడ్డారు. "నేషనల్ డిఫెన్స్ అకాడమీ 150వ కోర్సు పాసింగ్ అవుట్ పరేడ్‌కు సమీక్షా అధికారిగా ఈ రోజు ఇక్కడ ఉండటం నాకు గర్వంగా ఉంది. ప్రగాఢమైన వ్యక్తిగత భావోద్వేగాన్ని కలిగిస్తోంది. ఈ రోజు 18 మంది మహిళా క్యాడెట్లతో సహా 353 మంది క్యాడెట్లు ఈ గొప్ప సంస్థ నుంచి ఉత్తీర్ణులయ్యారు. ఇది అకాడమీకి, సాయుధ దళాలకు, దేశానికి అపురూపమైన క్షణం. మీరు ఆర్మీ యూనిఫాం ధరించడానికి సిద్ధమవుతుండగా, నేను నా యూనిఫాం తీసివేయడానికి సిద్ధమవుతున్నాను. నేను మీకు కచ్చితంగా చెప్పగలను. మీరు ఇక్కడ ప్రారంభించేది శాశ్వతంగా నిలిచిపోతుంది. ఎన్‌డీఏ కోర్సులో ఉత్తీర్ణులైన 12 మిత్ర విదేశాలకు చెందిన 24 మంది క్యాడెట్లకు అభినందనలు. మీరు విభిన్న నేలల నుంచి వచ్చారు. కానీ ఒకే నేల, ఒకే విలువలతో ఇక్కడి నుంచి వెళ్తున్నారు. " అని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు.

# మండుటెండలో నిరాహార దీక్ష ప్రారంభించిన మనోజ్ జారంగే



**ముంబై:** మరాఠా కోటా కార్యకర్త మనోజ్ జారంగే పాటిల్ మరోసారి నిరవధిక నిరాహార దీక్షకు దిగారు. మహారాష్ట్రలోని జల్నా జిల్లా అంతర్వాలి సరతి గ్రామంలో మండుటెండల మధ్య ఆయన శనివారంనాడు నిరసన దీక్షకు కూర్చున్నారు. ఆయన చేసిన డిమాండ్లపై మహారాష్ట్ర ప్రభుత్వం చర్చలు సాగిస్తుండటంతో పాటు వాటిని సానుకూలంగా పరిశీలించగలమని శుక్రవారం రాత్రి హామీ ఇచ్చింది. అయినప్పటికీ తమకిచ్చిన హామీల అమలులో ఎడతెరిపి లేకుండా జాప్యం జరుగుతూ వస్తోందంటూ ఆయన దీక్షకు దిగారు.అంతర్వాలి సరతి గ్రామానికి చేరుకున్న జలవనరుల శాఖ మంత్రి రాధాకృష్ణన్ విఖే-పాటిల్ నిరసన దీక్షను విరమించాల్సిందిగా మనోజ్ జారంగేను కోరారు. కీలక డిమాండ్లు నెరవేర్చేందుకు మరింత సమయం ఇవ్వాలని ప్రభుత్వం తరపున ఆయన కోరడంతో తొలి విడత చర్చలు విఫలమయ్యాయి. దీంతో మంచినీళ్లు, ఆహారం లేకుండా, మండుటెండను కూడా లెక్కచేయకుండా బహిరంగ ప్రదేశంలో జారంగే నిరసన దీక్షకు దిగారు. నిరసన ప్రదేశాన్ని ఎండ, ప్రమాదాల నుంచి రక్షణనిచ్చే ప్రదేశానికి మార్చాలని మంత్రి చేసిన విజ్ఞప్తిని కూడా ఆయన తోసిపుచ్చారు.గత ఏడాది ముంబై ఆజాద్ మైదానంలో నిరాహార దీక్ష సందర్భంగా తనకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుండటంపై మనోజ్ జారంగే అసంతృప్తితో ఉన్నారు. మరాఠా రిజర్వేషన్ ప్రక్రియ కింద కుంబి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని ఆయన ప్రశ్నించారు. నెలలోగా సతారా గెజిట్‌ను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కుల సర్టిఫికెట్, ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు నిరాకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# సోనియా గాంధీ కంటికి శస్త్రచికిత్స



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, పార్టీ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ కంటికి ఇటీవల శస్త్ర చికిత్స జరిగింది. ఈ సర్జరీ నుంచి కోలుకున్న సోనియా గాంధీ తాజాగా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. న్యూఢిల్లీలోని తన నివాసమైన10 జన్‌పథ్‌కు చేరుకున్నారు. కొద్ది రోజులుగా సోనియా అనారోగ్యంపై చాలా ప్రచారం జరిగింది. ఆమెకు ఏమైంది అనే విషయంలో ఎలాంటి ప్రకటనా రాలేదు. ఇదే సమయంలో ఇటీవల న్యూఢిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో చేరినట్లు ప్రచారం జరిగింది. ఆమె తనయుడు రాహుల్ గాంధీ కూడా సోనియా గాంధీని ఆస్పత్రిలో కలిసి వచ్చారు. అయితే, సోనియా గాంధీకి కంటి ఆపరేషన్ జరిగినట్లు తాజాగా వెల్లడైంది. ఈ ఆపరేషన్ తర్వాత కొద్ది రోజులపాటు ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నారు. ఆమె పూర్తిగా కోలుకున్న తర్వాత ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. సోనియా చాలాకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.

# రాజస్థాన్‌లో ఇసుక తుపాన్ బీభత్సం పట్టపగలే చిమ్మచీకట్లు!



**రాజస్థాన్:** రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం సృష్టించింది. చురు, బికనేర్ ప్రాంతాలను ఇసుక తుపాను అతలాకుతలం చేసింది. సునామీ తరహాలో భారీ ఈదురు గాలులతో నివాస ప్రాంతాలను ఇసుక ముంచెత్తింది. ఇసుక తుపానుకు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తుపాను ధాటికి పట్టపగలే చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసింది. రాజస్థాన్‌లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో వాతావరణం అకస్మాత్తుగా మారిపోయింది. ఆకాశాన్ని భారీ ధూళి మేఘాలు కమ్మేయడంతో పట్టపగలే రాత్రిని తలపించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భయంకరమైన ఇసుక తు ఫాను విరుచుకుపడింది. సుడిగాలిలా చెలరేగిన భారీ ధూళి మేఘాలు ఆకాశాన్ని పూర్తిగా కప్పేశాయి. విపరీతమైన వేగంతో గాలులు వీయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లపై కొద్ది మీటర్ల దూరం కూడా కనిపించని పరిస్థితి నెలకొనడంతో వాహనాలు హెడ్‌లైట్ల సాయంతో మెల్లగా కదిలాయి.ఇసుక తుపానుకు స్థానిక మార్కెట్లలో గందరగోళం నెలకొంది. బలమైన గాలులు, ఇసుక తుపాన్ నుంచి రక్షించుకునేందుకు ప్రజలు సురక్షిత ప్రాంతాలకరోడ్లపై కొద్ది మీటర్ల దూరం కూడా కనిపించని ౕ పరుగులు తీశారు. ఈ భీకర గాలులకు పలు ప్రాంతాల్లో చెట్లు, కరెంటు స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసింది. దట్టమైన ఇసుక తుఫాను, భారీ వర్షం కారణంగా స్థానికుల రోజువారీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సర్దార్‌షహర్ ప్రాంతంలో ధూళి మేఘాల తీవ్రత ఎక్కువగా కనిపించింది. ఆకాశాన్ని ఇసుక మేఘాలు పూర్తిగా కమ్మేయడంతో, పట్టపగలే దట్టమైన చీకట్లు అలుముకున్న దృశ్యాలు చూపరులను భయాందోళనలకు గురిచేశాయి.

# కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ జూన్3న ప్రమాణస్వీకారం




**కర్ణాటక :**తదుపరి సీఎంగా డీకే శివకుమార్ పేరు ఖరారైంది. జూన్ 3న లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ శనివారం తెలిపారు. వాస్తవానికి ఈ సాయంత్రం 4 గంటలకు జరగనున్న కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం (సీఎల్‌పీ) జరగనుంది. అయితే అందుకు ముందే ఈ కీలక ప్రకటన రావడం గమనార్హం.కాగా, డీకే శివకుమార్ ఈ రోజు ఉదయం లోక్‌భవన్‌లో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తో భేటీ అయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపైనే వీరిద్దరి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఎందుకంటే, గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ ఆదివారం ధర్మస్థలలో జరిగే ఉపరాష్ట్రపతి పర్యటనకు హాజరుకావాల్సి ఉంది. ఇందుకోసం ఆయన ఈ రోజే బెంగళూరు వెళ్తున్నారు. గవర్నర్ అందుబాటులో ఉండరనే ఉద్దేశంతోనే, సీఎల్పీ సమావేశానికి ముందే డీకే ఆయనతో భేటీ అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మంత్రివర్గంలో సిద్ధరామయ్య కొడుకుశివకువార్ సీఎం అయ్యాక, కొత్త మంత్రి వర్గంలో సిద్ధరామయ్య కుమారుడికి చోటు దక్కే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఎందకంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం దిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య, కొత్త క్యాబినెట్‌లో తన తరపున మంత్రుల జాబితాను పార్టీ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ పరిశీలన కోసం అందించారు. అందులోనూ తన కుమారుడు, ఎమ్మెల్సీ డాక్టర్ యతీంద్రకు ఉపముఖ్యమంత్రి పదవితోపాటు, కీలక శాఖలు కేటాయించాలని ప్రత్యేకంగా కోరినట్లు తెలుస్తోంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, సిద్ధరామయ్య ప్రభుత్వంలోని మంత్రుల్లో దాదాపు సగం మందికి కొత్త మంత్రివర్గంలో చోటు దక్కకపోవచ్చని సమాచారం.సీఎం మార్పు వల్ల నో యూజ్కర్ణాటక కాంగ్రెస్? సర్కార్?పై బీజేపీ ఎంపీ, మాజీ సీఎం బసవరాజ్? బొమ్మై శనివారం విమర్శల వర్షం కురిపించారు. కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయడం వల్ల సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. అసలు రాష్ట్రంలో అర్థవంతమైన మార్పు వచ్చే అవకాశమే లేదని అభిప్రాయప డ్డారు. ప్రస్తుతం కర్ణాటక భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. సరైన పాలన లేకపోవడం, అభివృద్ధి శూన్యం కావడం వల్ల ప్రజల్లో, ముఖ్యంగా ఓబీసీ సామాజిక వర్గంలో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. వారి అసంతృప్తి భవిష్యత్ ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తుందని జోస్యం చెప్పారు."ప్రస్తుతం రాష్ట్రం భారీ రుణాల భారంతో కొట్టుమిట్టాడుతోంది. సుపరిపాలన, అభివృద్ధి లేక ప్రజల్లో నైరాశ్యం అలముకుంది. ప్రజలు, ప్రత్యేకించి ఓబీసీ వర్గం నిరంతరం నిరాశకు గురవుతున్నారు. అది ప్రభావం వచ్చే ఎన్నికల్లో కనిపిస్తుంది" అని బొమ్మై హెచ్చరించారు. సిద్ధరామయ్య మే 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత, కర్ణాటక కాంగ్రెస్?లో నాయకత్వ మార్పు, సంస్థాగత పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న తరుణంలో బొమ్మై ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.కాగా, సిద్ధరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్‌ంద్ గెహ్లోత్ ఆమోదించడంతో పాటు మంత్రిమండలిని కూడా రద్దు చేశారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తయ్యే వరకు సిద్ధరామయ్యను ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరారు. కాగా సాయంత్రం జరగనున్న సీఎల్?పీ సమావేశంలో డీకే శివకుమాం?ను లాంఛనగా ముఖ్యమంత్రిగా ఎన్నుకునే అవకాశం కనిపిస్తోంది. ఇది కాస్త సజావుగా సాగితే, ఆ తర్వాత రాజ్యసభ నామినేషన్లు, ఎమ్మెల్సీ పదవులతో సహా కీలక నియామకాలను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది.

# ఉగ్ర కుట్ర భగ్నం.. పాక్ ఐఎస్ఐతో సంబంధాలున్న 9 మంది అరెస్టు



**ఢిల్లీ :**దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులను సిద్ధమైన 9 మందిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో నిందితులకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. నిందితులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని చెప్పారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారని అన్నారు. వారి నుంచి పలు ఆయుధాలను చేసుకున్నామని చెప్పారు. అణు కేంద్రాలు, ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లు, పవర్‌ప్లాంట్ వంటి కీలకమౌలిక వసతులను ఈ ఉగ్రవాదులు టార్గెట్ చేశారని పోలీసులు తెలిపారు. భద్రతా దళాలను కూడా వారు టార్గెట్ చేసే యోచనలో ఉన్నారని అన్నారు. ఉగ్రమూకపై గత కొంతకాలంగా నిఘా పెట్టి తాజాగా అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ కుట్రలో పాక్ పాత్ర ఏ మేరకు ఉందీ అనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. నిధులు ఎవరు ఇస్తున్నారో? ఈ ముఠాకు విదేశీ హ్యాండ్లర్లు ఎవరో? తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

# యూపీ విద్యుత్ వినియోగదారులకు షాక్.



**లక్నో:** ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్ ధరలు పెంచింది. ఇంధన సర్దుబాటు ఛార్జీ విధానం కింద అదనపు సర్‌ఛార్జ్ విధించాలని ఉత్తర ప్రదేశ్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్ణయించింది. దీంతో జూన్ నెల నుంచి కరెంట్ బిల్లులు పది శాతం మేర పెరుగనున్నాయి. విద్యుత్ పంపిణీ సంస్థలకు పెరిగిన ఇంధనం, విద్యుత్ కొనుగోలు ఖర్చులను భర్తీ చేయడానికి అదనపు సర్‌ఛార్జ్ విధిస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఇంధన సర్దుబాటు ఛార్జ్ విధానం ద్వారా ఇంధన ఖర్చులు, విద్యుత్ కొనుగోలు వ్యయాలలో వచ్చే హెచ్చుతగ్గులను వినియోగదారుల నుంచి తిరిగి రాబట్టుకోనున్నట్లు వివరించారు.కాగా, ఇంధన సర్దుబాటు ఛార్జీ విధానం కింద అదనపు సర్‌ఛార్జ్ విధించనుండటంతో ఉత్తర ప్రదేశ్‌లోని విద్యుత్ వినియోగదారులు అధిక విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో జూన్ నెల నుంచి కరెంట్ బిల్లులు సుమారు పది శాతం మేర పెరుగనున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులపై ఆర్థిక భారం పడనున్నది.

# భారత పర్యటనలో ట్రంప్ కూతురు



**న్యూ ఢిల్లీ :**భారత పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫనీ, శనివారం చారిత్రాత్మక తాజ్ మహల్‌ను సందర్శించారు. భర్త మైఖేల్ బౌలోస్‌తో కలిసి, సుమారు గంట సేపు ఆ కట్టడాన్ని సందర్శించారని అధికారులు తెలిపారు. ఆ సమయంలో ఆ కట్టడాన్ని ఆసక్తిక రంగా వీక్షిస్తూ ప్రాంగణంలోని వివిధ ప్రదేశాల్లో ఫొటోలు దిగారు. అంతేకాకుండా, తాజ్‌మహల్ కట్టడం, దాని చరిత్ర, వాస్తుశిల్పంపై ఎంతో ఆసక్తి చూపారని, నిర్మాణం గురించి అనేక ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారని టూరిస్ట్ గైడ్ రమేశ్ దివాన్ తెలిపారు.స్వామి నారాయణ్ అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించి న టిఫనీదిల్లీ పర్యటనలో భాగంగా ప్రఖ్యాత స్వామి నారాయణ్ అక్షరధామ్ ఆలయాన్ని టిఫనీ సందర్శించారు. ఆలయంలోని శిల్పక ళను ఆసక్తిగా తిలకించారు. అలాగే, ఆలయం ఆవరణలోని 108 అడుగుల నీలకంఠ్ వర్ణీ విగ్రహాన్ని సందర్శించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ పర్యటన గురించి ఎక్స్‌లో వేదికగా పోస్ట్ చేశారు. అందులో అక్షరధామ్ ఆలయ సందర్శనలో తన అనుభవాలు అద్భుతమని అభివర్ణించారు. "సంస్కృతి, వారసత్వాన్ని అన్వేషించిన ఒక అందమైన రోజు" అని టిఫనీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు, టిఫనీ పర్యటన వేళ భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ కూడా స్పందించారు. భారత్ పర్యటనకు వచ్చిన టిఫనీ, ఆమె భర్తకు స్వాగతమంటూ ఎక్స్? వేదికగా పోస్ట్? చేశారు.నిఘా పటిష్ఠఇదిలా ఉండగా, టిఫనీ, ఆమె భర్త శనివారం ప్రత్యేక విమానంలో ఆగ్రాలోని ఖేరియా విమానాశ్రయానికి చేరుకుతరం వీరిద్దరూ రాజస్థాన్‌లోని జైసల్మేర్‌కు వెళ్లారు. ఈ నేపథ్యంలో అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. టిఫనీ సందర్శన నేపథ్యంలో ఒక అమెరికా బృందం ఆగ్రాలో మకాం వేసినట్లు తెలిసింది. అంతేకాదు, టిఫనీ, ఆమె భర్త ఆగ్రా పర్యటన నేఫథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు అధికారులు. ట్రంప్ రెండో భార్య మార్లా కుమార్తె అయిన టిఫనీ భారత్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి కాదు. 2018 ట్రంప్ భారత పర్యటనలో ఉన్నప్పుడు ఆయనతో పాటు టిఫనీ కూడా భారత్‌కు వచ్చారు.

ఆదివారం, మే, 31, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# ఈ ప్రత్యేక తిథుల్లో చేయాల్సిన, చేయకూడని పనులు ఇవే!



తెలుగు పంచాంగం ప్రకారం మే 17 నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అవుతుంది. ప్రతి సంవత్సరంలో 12 నెలలు ఉంటే ఈ సంవత్సరంలో మాత్రం 13 నెలలు ఉండటం విశేషం. సాధారణంగా అధిక మాసంలో శుభకార్యాలు నిషిద్ధం అయినప్పటికీ కొన్ని వైదిక పరమైన కార్యక్రమాలు జరుపుకోవచ్చని పండితులు చెబుతున్నారు. అయితే అధిక జ్యేష్ఠంలో కూడా కొన్ని ప్రత్యేక తిథులు ఉంటాయి. శాస్త్రం సమ్మతించిన కొన్ని శుభకార్యాలు కూడా చేసుకోవచ్చు.

అధిక జ్యేష్ఠంలో పుణ్య తిథులు

మే 17, ఆదివారం, అధిక జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి: ఈ రోజు నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అవుతుంది.మే 18, సోమవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ విదియ: చంద్రోదయం. అధిక మాసంలో వచ్చే తొలి చంద్రోదయం. ఈ రోజు సాయంత్రం మనః కారకుడైన చంద్రుని నెలవంకను దర్శించడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని పండితులు చెబుతున్నారు. ఈ రోజు చంద్రుని ధ్యానించడం వలన శుభాలు చేకూరుతాయి.

మే 22, శుక్రవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ షష్టి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణమే 23, శనివారం, అధిక జ్యేష్ఠ శుద్ధ సప్తమి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణ, బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మే 25, సోమవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ నవమి/దశమి: రోహిణి కార్తె ప్రారంభం

మే 27, బుధవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో గరుడోత్సవం, మూడేళ్లకు ఒకసారి మాత్రమే వచ్చే పద్మిని ఏకాదశి

మే 28, గురువారం, అధిక జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి/త్రయోదశి: హృషీకేశ్ నారాయణవనం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం, ధ్వజారోహణం, పక్ష ప్రదోషంమే 29, శుక్రవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి: కర్తరి త్యాగంమే 31, ఆదివారం, అధిక జ్యేష్ఠ పౌర్ణమి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి చక్రస్నానం, ధ్వజావరోహణం, బ్రహ్మోత్సవాలు సమాప్తం.జూన్ 1, సోమవారం అధిక జ్యేష్ఠ బహుళ పాడ్యమి: హృషీకేశ్ నారాయణవనం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి గరుడోత్సవంజూన్ 2, మంగళవారం అధిక జ్యేష్ఠ బహుళ విదియ: యమునా నది పుష్కరాలు ప్రారంభం, ఆది పుష్కరాలు

జూన్ 4, గురువారం అధిక జ్యేష్ఠ బహుళ చవితి: సంకష్టహర చవితి

చవితి: సంకష్టహర చవితి

జూన్ 5, శుక్రవారం అధిక జ్యేష్ఠ బహుళ పంచమి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం, హృషీకేశ్ నారాయణవనం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి చక్రస్నానం, బ్రహ్మోత్సవాలు ముగింపు, ధ్వజావరోహణం

జూన్ 8, సోమవారం, అధిక జ్యేష్ఠ బహుళ అష్టమి: మృగశిర కార్తె ప్రారంభం

జూన్ 11, గురువారం, అధిక జ్యేష్ఠ బహుళ ఏకాదశి: సర్వ ఏకాదశి

జూన్ 12, శుక్రవారం, అధిక జ్యేష్ఠ బహుళ ద్వాదశి/త్రయోదశి: పక్ష ప్రదోషం

జూన్ 13, శనివారం, అధిక జ్యేష్ఠ బహుళ త్రయోదశి/చతుర్దశి: శని త్రయోదశి, మాస శివరాత్రిజూన్ 15, సోమవారం, అధిక జ్యేష్ఠ బహుళ అమావాస్య: సోమవతి అమావాస్య ఈ రోజుతో అధిక జ్యేష్టం సమాప్తమవుతుంది.

అధిక మాసంలో ఏవి చేయవచ్చు? ఏవి చేయకూడదు?అధిక మాసంలో వివాహాలు, గృహప్రవేశాలు, నామకరణ వేడుకలు, శంకుస్థాపనలు, ఉపనయనాలు, అన్నప్రాశను, నూతన వ్యాపార ప్రారంభాలు, అక్షరాభ్యాసాలు, పిల్లలకు చెవులు కుట్టించడం వంటి శుభకార్యాలు నిర్వహించకూడదు. శ్రీమంతం వేడుకలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించవచ్చు.విష్ణువు ఆరాధనప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఏర్పడే ఈ అధిక మాసానికి శ్రీ మహావిష్ణువు అధిపతి కావున ఈ అధిక మాసం సమయంలో శ్రీ మహావిష్ణువును భక్తితో పూజించిన వారికి ధనధాన్యాలకు, అష్టైశ్వర్యాలకు కొరత ఉండదని స్వయంగా శ్రీ మహావిష్ణువే వరం ఇచ్చాడని పురాణాలు చెబుతున్నాయి. అలాగే ఈ మాసంలో చేసే జపతపాలకు, పిత్రు కార్యాలకు, దానధర్మాలు అధిక ఫలం ఉంటుందని శాస్త్ర వచనం. రానున్న అధిక మాసంలో శాస్త్రం సూచిన విధంగా పుణ్య తిథులు ఆచరిస్తూ శ్రీ మహా విష్ణువును పూజిస్తూ సకల సౌభాగ్యాలు పొందుదాం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత ం విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# బిర్లా మందిర్‌కు 50 ఏళ్లు పూర్తి- హుస్సేన్ సాగర్ ఒడ్డున వెన్నెలలా మెరిసే ఆలయ విశేషాలివే!



తెల్లని పాలరాతి మందిరంలో వెలసిన శ్రీ వేంకటేశ్వరుని దర్శనం పాలకడలిలో శేషతల్పంపై శయనించే శ్రీ మహావిష్ణువును తలపిస్తుంది. హుస్సేన్ సాగర్ ఒడ్డున వెలసిన ఈ బిర్లామందిర్ భాగ్యనగరానికి తలమానికంగా నిలుస్తోంది. అతి ప్రాచీనమైన ఈ ఆలయం ఈ ఏడాదితో 50 వసంతాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకొంటున్న నేపథ్యంలో బిర్లా మందిర్ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**బిర్లా మందిర్!**

హైదరాబాదుకు వచ్చినవారు బిర్లామందిర్ చూడకుండా వెనుతిరిగి వెళ్లరు! నిజానికి ఇది ఒక ఆలయం మాత్రమే కాదు భాగ్యనగర ప్రజల భావోద్వేగం. పగటిపూట చూస్తే పండువెన్నెలను తలపిస్తూ, మూర్తీభవించిన వెన్నెల రాశిలా దర్శనమిచ్చే బిర్లామందిర్ రాత్రి వేళ మిరుమిట్లు గొలిపే విద్యుద్దీప కాంతులతో అబ్బురపరుస్తుంది. ఇక్కడ ఆలయ విశేషాలు తెలుసుకునే ముందు అసలు భాగ్యనగరంలో బిర్లామందిర్ రూపుదిద్దుకోవడం వెనుక ఉన్న చరిత్ర గురించి తెలుసుకుందాం.

**బిర్లామందిర్ చరిత్ర**

ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతూ ప్రసిద్ధి చెందిన హిందుస్థాన్ ఛారిటీ ట్రస్ట్ దేశవ్యాప్తంగా బాలాజీ ఆలయాలు నిర్మించాలనే సత్సంకల్పంతో బిర్లా ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ విధంగా బిర్లా ఫౌండేషన్ దేశవ్యాప్తంగా పలు ప్రదేశాల్లో దాదాపు 35 బాలాజీ ఆలయాలను నిర్మించింది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ ఆలయాల్లో మొదటిది దేశ దిల్లీలో ఉంటే, రెండోది మన భాగ్యనగరంలో ఉండడం మన భాగ్యం!

**నగరం నడిబొడ్డున**

హైదరాబాద్ నగరం నడిబొడ్డున 280 అడుగుల ఎత్తున ఉన్న కాలాపహాడ్ అనే కొండపైన 1966లో బిర్లామందిర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే ఆలయ నిర్మాణం పూర్తి కావడానికి దాదాపు 10 సంవత్సరాల సుదీర్ఘ సమయం పట్టింది. అచ్చమైన, స్వచ్ఛమైన పాలరాతితో నిర్మించిన బిర్లామందిర్ నిర్మాణంలో సుమారు 2 వేల టన్నుల పాలరాతి వాడారని ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. పాలరాతికి ప్రసిద్ధి చెందిన రాజస్థాన్ నుంచి వచ్చిన పలరాతితోనే మొత్తం ఆలయాన్ని నిర్మించారు.మూలవిరాట్ దివ్య విగ్రహం రూపుదిద్దుకుంది ఇలాబిర్లామందిర్ గర్భాలయంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి విగహాన్ని చూస్తే తిరుమల వెంకన్నను దర్శించిన అనుభూతి కలుగుతుంది. గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో దొరికే నల్లరాతి శిలతో, ప్రసిద్ధ శిల్పకళా నిపుణుడు గణపతి స్థపతి స్వామివారి దివ్య విగ్రహాన్ని తయారు చేయడం విశేషం. జీవకళ ఉట్టిపడేలా దర్శనమిచ్చే శ్రీనివాసుని విగ్రహం తయారీకి, ఆలయ నిర్మాణానికి సుమారు 10 సంవత్సరాల సమయం పట్టింది. 1976 లో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి అమృత హస్తాల మీదుగా స్వామి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ జరిగింది. ఆనాటి నుంచి ఎందరో భక్తులు బిర్లామందిర్ సందర్శించి తరిస్తున్నారు.

ఉత్తర దక్షిణాది మేలు కలయికతో నిర్మాణశైలి బిర్లామందిర్ ఆలయ నిర్మాణ శైలి ఉత్తర దక్షిణ ఆలయ నిర్మాణాల శైలి మేళవింపుతో కనిపిస్తుంది. ఆలయ రాజగోపురం, గరుడ మందిరం తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణశైలిని పోలివుంటే, ముఖ మండపం, మధ్య మండపం, విమాన గోపురం పూరి జగన్నాథ స్వామి ఆలయ నిర్మాణ శైలిని పోలి ఉండడం విశేషం. మండపం పైకప్పు రాజస్థాన్?లోని మౌంట్ అబూ శిఖరాన్ని తలపిస్తుంది.

**ఆలయ విశేషాలు**

కొండపై వెలసిన శ్రీనివాసుని దర్శించుకోవడానికి మెట్ల మార్గంలో వస్తున్న భక్తులకు ముందుగా శ్రీకృష్ణుని నల్లరాతి విగ్రహం ఆహ్వానం పలుకుతుంది. అలాగే కొంచెం ముందుకు మధ్య మండపం, విమాన గోపురం పూరి వెళ్లగానే గణపతి, శివపార్వతుల ఉపాలయాలు దర్శనమిస్తాయి.

**స్వయంభు హనుమ**

బిర్లామందిర్ ఆలయ నిర్మాణం సమయంలో ఈ ప్రాంతంలో లభించిన హనుమ విగ్రహాన్ని అలాగే ఇక్కడ ప్రతిష్టించారు. అందుకే ఇక్కడ హనుమను స్వయంభువుగా కొలుస్తారు.

**శ్రీనివాసుని దివ్య దర్శనం**

ప్రకృతి అందాలు తిలకిస్తూ పాలరాతి మెట్లు ఎక్కి జయ విజయులను దాటుకుని గర్భాలయంలో వెలసిన శ్రీనివాసుని దర్శించగానే భక్తులు అనిర్వచనీయమైన దివ్యానుభూతికి లోనవుతారు. దాదాపు 11 అడుగుల నిలువెత్తు విగ్రహంగా, నుదుట వజ్రాన్ని ధరించిన వేంకటేశ్వరుడు భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నాడు. స్వామికి ఇరువైపులా ఆండాళ్, పద్మావతి దేవి కొలువై ఉండగా స్వామికి ఎదురుగా ముకుళిత హస్తాలతో గరుడుడు దర్శనమిస్తాడు. ప్రధాన ఆలయానికి ఎదురుగా 45 అడుగుల ధ్వజస్తంభం, ఆలయ గోడలపై రామాయణ, మహాభారత ఘట్టాలకు సంబంధించిన చిత్రాలు దర్శించుకోవచ్చు.

**పూజోత్సవాలు**


బిర్లామందిర్?లో పూజలన్నీ పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా జరుగుతాయి. ఉదయాన్నే స్వామికి సుప్రభాత సేవతో మొదలయ్యే పూజలు రాత్రి ఏకాంతసేవతో ముగుస్తాయి. ప్రతి శుక్రవారం అభిషేకం, ఆశ్వయుజ మాసంలో బ్రహ్మోత్సవాలు తిరుమల తరహాలో నిర్వహిస్తారు. ప్రతి మాసంలో వచ్చే స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం రోజు ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక వైకుంఠ ఏకాదశి, జన్మాష్టమి వంటి పర్వదినాలు విశేషంగా జరుపుతారు.భక్తుల పేరిట పూజలు జరపని ఏకైక ఆలయంబిర్లామందిర్ నిర్మించినప్పటి నుంచి ఇప్పటి వరకు భక్తుల పేరిట ఎలాంటి అర్చనలు, పూజలు జరపలేదు. రోజూ స్వామికి చేసే సేవలన్నీ లోకకల్యాణం కోసమేనని, ఆలయ నిర్మాణం నుంచి ఇదే సంప్రదాయం కొనసాగుతోందని అర్చకులు చెబుతారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఆలయాన్ని నిర్మించిన బిర్లా కుటుంబీకుల పేరుమీద కూడా ఈ 50 ఏళ్లలో ఒక్కరోజు కూడా పూజ చేయలేదంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఉత్సవప్రియుడైన శ్రీనివాసుడు తాను జరిపించుకునే ఉత్సవాలని లోకకల్యాణం కోసమే కాబట్టి ఇక భక్తుల పేరిట ప్రత్యేక పూజలు అవసరం లేదని అంటారు.

భాగ్యనగరంలోని నాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయాన్ని భక్తులు తరచుగా దర్శిస్తుంటారు. బిర్లామందిర్ ఇక్కడ ఉండడం భాగ్యనగర వాసుల భాగ్యం. మనం కూడా వీలున్నప్పుడు బిర్లామందిర్ సందర్శించి ఆధ్యాత్మిక ప్రశాంతత పొందుదాం.

**ఓం నమో వేంకటేశాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# ఎండ నుంచి రక్షణ పొందాలంటే – ఎలాంటి రంగు దుస్తులు ధరించాలి



ఓ వైపు ఎండలు మండిపోతున్నాయి. మరోవైపు వేడి, ఉక్కపోతతో సతమతమవుతున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో బయటికి వెళ్లినప్పుడు ఎండ తీవ్రత చర్మంపై పడకుండా సన్?స్క్రీన్ లోషన్లు రాసుకుంటాం. అయితే, ఇదొక్కటే సరిపోదంటున్నారు నిపుణులు. అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడకుండా ఉండాలంటే వేసుకునే దుస్తులు కూడా ముఖ్యమేనంటున్నారు. ఈ క్రమంలో సరైన ఫ్యాబ్రిక్, ఎంచుకునే రంగులను పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. మరి, ఎండ నుంచి రక్షణ పొందాలంటే ఎలాంటి దుస్తులు ధరించాలో ఇప్పుడు తెలుసుకుందాం!ఖాఫీ క్లాతింగ్ అంటే? : సూర్యకాంతి నుంచి అతినీలలోహిత కిరణాలు (ఖఎ–ఝఎం) చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా, చర్మం కందిపోవడం, నల్ల మచ్చలు, ముడతలు లాంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకే, వీటన్నింటి నుంచి రక్షణ పొందాలంటే.. సరైన దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో యూవీ కిరణాల నుంచి రక్షణ ఇచ్చే 'యూపీఎఫ్ క్లాతింగ్'ని ఎంచుకోవాలని సలహా ఇస్తున్నారు.అంటే, మనం ఎండ నుంచి రక్షణ పొందడానికి ఖాఫీ 30ం రేటింగ్ ఉన్న సన్?స్క్రీన్ లోషన్లు ఎలా ఎంచుకుంటామో.. అదే విధంగా ఖాఫీం50 రేటింగ్ ఉన్న ఫ్యాబ్రిక్స్ ధరించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. ఈ తరహా దుస్తులు మార్కెట్లో దొరకుతాయట. ఇవి 98 శాతం ఖఎ కిరణాలు చర్మానికి తాకకుండా అడ్డుకుంటాయని పలు అధ్యయనాల్లో తేలింది. ఇవి సింథటిక్ మైక్రో పాలియెస్టర్, నైలాన్, వెదురు, కాటన్, లినెన్ వంటి ఫ్యాబ్రిక్స్?తో తయారవుతాయంటున్నారు నిపుణులు. అలాగే, వీటిలోనూ అతినీల లోహిత కిరణాల్ని బ్లాక్ చేసే డై లతోనూ రంగులద్దినవి దొరుకుతాయని తెలియజేస్తున్నారు. కాబట్టి, ఎక్కువగా ఎండలో గడిపేవారు ఈ తరహా దుస్తుల్ని ఎంచుకుంటే ఎండ నుంచి రక్షణ పొందవచ్చని వివరిస్తున్నారు.దుస్తులు ఇలా : ఎండ, ఖఎ నుంచి రక్షణ పొందాలంటే.. మనం డ్రస్సింగ్ చేసుకొనే క్రమంలోనూ పలు జాగ్రత్తలు తీసుకోవాలనినిపుణులు సూచిస్తున్నారు పొడవాటి డ్రస్సులు : చాలామంది ఉక్కపోతగా ఉందని పల్చటి దుస్తులు ధరిస్తుంటారు. కానీ, అతినీలలోహిత కిరణాల నుంచి రక్షణ పొందాలంటే కాస్త మందంగా ఉన్న దుస్తులు ధరించడం, శరీరమంతా కవరయ్యేలా పొడవాటి డ్రస్సులు ఎంచుకోవాలంటున్నారు నిపుణులు. అవసరమైతే చేతులు పూర్తిగా కవరయ్యేలా పొడవాటి చేతులున్న జాకెట్ వేసుకోవడం, హై–కా లర్ డ్రస్సులు వంటివి ఎంచుకోవాలంట న్నారు.ఓవర్?సైజ్డ్ : ప్రస్తుతం స్లీవ్?లెస్ వేసుకున్నా, పై నుంచి ఓవర్?సైజ్డ్? షర్ట్స్, ష్రగ్స్ వంటివి జతచేస్తే ఎండ నుంచి రక్షణ పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాగే, శరీరానికి గాలి కూడా తగులుతుందని అంటున్నారు.పాతబడిన దుస్తులు : కొంతమంది పాతబడిన, రంగు వెలిసిపోయిన దుస్తుల్ని పదేపదే ధరిస్తుంటారు. ఇలాంటిటి వాటిని పక్కన పెట్టేయాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే, ఎక్కువ సార్లు ధరించడం వల్ల వీటి నాణ్యత తగ్గిపోతుందని, తద్వారా యూవీ కిరణాలు పరివర్తనం చేయలేవని పేర్కొంటున్నారు.ముదురు రంగులే కానీ : ఖఎ కిరణాలు చర్మంపై పడకుండా చేయడంలో దుస్తుల రంగులు కూడా కీలక పాత్ర పోషిస్తాయంటున్నారు. అయితే, చాలామంది ముదురు రంగు దుస్తులు ఎండను గ్రహించి చర్మానికి చేటు చేస్తాయని చెబుతున్నారు. కానీ, ముదురు రంగుల వల్లే ఎండ నుంచి రక్షణ పొందవచ్చని తెలియజేస్తున్నారు. అదెలాగంటే, ముదురు రంగులు ఖఎ కిరణాల్ని శోషించుకొని.. అవి చర్మంపై పడకుండా అడ్డుకుంటాయని పేర్కొంటున్నారు. అందుకే, నలుపు, ముదురు నీలం, ముదురు ఎరుపు వంటి రంగులు ఈ కాలానికి చక్కగా నప్పుతాయంటున్నారు. అలాగే, ఇందులోనూ కాస్త మందంగా ఉన్న కాటన్, సింథటిక్ దుస్తులు ఎంచుకోవడం మేలట. సూర్యరశ్మి నుంచి లేత రంగుల కంటే ముదురు రంగులు ఎక్కువ రక్షణను అందిస్తాయని వీటితో పాటు నిడివి ఎక్కువగా ఉన్న మందపాటి టోపీలు, సన్?గ్లాసెస్ వంటివి ఈ కాలంలో ఖఎ కిరణాల నుంచి రక్షణ కల్పిస్తాయని ఔపేర్కొంది. కాబట్టి, డ్రస్సింగ్, యాక్సెసరీస్ విషయాల్లో జాగ్రత్తాలు పాటించాలని సూచిస్తున్నారు. తద్వారా ఎండ వల్ల చర్మంపై ప్రతికూల ప్రభావం పడకుండా జాగ్రత్త పడచ్చని సలహా ఇస్తున్నారు.

# ఈ మొక్కలతో ఇల్లు చల్లగా ఉంటుందట – మీరూ ఇలా ట్రై చేసి చూడండి!



ఇప్పుడు బయట ఎండ మండిపోతోంది. ఇంట్లోనూ ఉక్కపోత తప్పట్లేదు. దీన్ని నుంచి ఉపశమనం పొందడానికి ఏసీలను తెగ వాడేస్తున్నాం. అలా వాడటం అనేక ఆరోగ్య సమస్యలకు కారణం కావొచ్చుంటున్నారు నిపుణులు. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే కొన్ని రకాల మొక్కల్ని పెంచుకుంటే గాలి శుద్ధి, ఆహ్లాదకర వాతావరణంతో పాటు చల్లగా కూడా ఉంటుందని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఎలాంటి పెంచుకుంటే మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం!కలబంద : ఎండా కాలంలో ఇంట్లో కలబంద మొక్కల పెంపకం ప్రయోజనకరంగా ఉంటుంది. కేశ సంరక్షణకు, చర్మ సౌందర్యానికి ఉపయోగపడే కలబంద. గది ఉష్ణోగ్రతలను క్రమబద్ధీకరించడంలోనూ ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.వెదురు పామ్ : ఈ మొక్కలు కాంతి తక్కువ ఉన్న పరిస్థితుల్లోనూ పెరుగుతాయి. కాలుష్యాన్ని తొలగించి గాలి తాజాగా, చల్లగా ఉండేలా చేస్తాయి.మీ ఇంట్లో ఇద్దరు పిల్లలున్నారా? – మీరు ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!బేబీ రబ్బర్ : ఇంట్లో పెంచుకునే అందమైన మొక్కల్లో బేబీ రబ్బర్ ఒకటి. ఈ మొక్కలు గాలిలో టాక్సిన్లు తొలగించి, నాణ్యతను మెరుగుపరిచి వాతావరణాన్ని చల్లగా ఉంచుతాయి. చిన్నగా ఉంటుంది. కాబట్టి, దీన్ని ఇంట్లో ఎక్కడైనా సులభంగా పెంచుకోవచ్చు. రోజూ నీరు పోయాల్సిన అవసరం లేదు. 2010లో టెక్సాస్ ఎ అండ్ ఎం యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం, బేబీ రబ్బరు మొక్కలు కార్బన్?డయాక్సైడ్ స్థాయిలను తగ్గించడంలో, ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి.ఇంట్లో ఉండే పచ్చని మొక్కలను చూడడం వల్ల కంటికి ప్రశాంతత కలిగి మనసు ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. ఈ మొక్కల్ని వారంలో నాలుగు రోజులు ఇంట్లో, రెండు రోజులు ఆరు బయట పెడితే ఎక్కువ కాలం ఉంటాయి. – ఎం. శ్రీధర్, ఉద్యాన శాఖ, అసిస్టెంట్ డైరెక్టర్

ఫైకస్ : దీన్ని చిన్నపాటి కుండీ లేదా తొట్టెలో ఇంట్లోనే పెంచుకోవచ్చు. ఈ మొక్క గాలిని శుద్ధి చేస్తుంది. ఫార్మాల్డి హైడ్, బెంజీన్, ట్రైక్లోరో ఎథిలీన్ వంటి గాలిలోని కాలుష్యాలను తొలగించడంతో పాటు వేడిని తగ్గించడంలో సాయపడుతుంది.లెమన్?గ్రాస్ : ఆక్సిజన్?తో పాటు యాంటీ ఆక్సిడెంట్లకు గొప్పగా పని చేస్తాయి. ఇవి గాలిని శుద్ధిచేసి పరిసరాలు తాజాగా ఉండేందుకు తోడ్పడతాయి.

ఫెర్న్ : ఎండాకాలంలో ఇంటిని చల్లగా ఉంచగల మొక్క ఇది. నిండా ఆకులతో కనువిందు చేసే ఫెర్న్ గాలిలో తేమను నిలిపే గుణం కలిగి ఉంటుంది. గాలిలోని కార్బన్?డయాక్సైడ్?ను గ్రహించి ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది. ఇంట్లో గాలి నాణ్యతను వె ం ర ం గ ం వ ర చ డ ం లో న ా సహాయపడుతుంది.స్నేక్ ప్లాంట్ : ఈ మొక్కలు ఫార్మాల్డిహైడ్, బెంజీన్ వంటి టాక్సిన్లను తొలగించడంతో ఇంట్లో గాలి శుభ్రపడుతుంది. ఇది రాత్రిపూట ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.స్పైడర్ ప్లాంట్ : గాలిలో ఉండే కార్బన్?డయాక్సైడ్, ఫార్మాల్డి హైడ్?లను తొలగించడంలో స్పైడర్ ప్లాంట్?లు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇవి గాలిలో తేమను జోడించి ఇల్లంతా చల్లగా ఉండేలా చేస్తాయట.తులసి : తులసి ఇంట్లోని కార్బన్?డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికరమైన కాలుష్య కారకాలను గ్రహించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది రోజులో సుమారు 20 గంటల వరకు ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.

# 6,6,6,6,2,2.. 11 బంతుల్లో 345 స్ట్రైక్ రేట్.. చివరి ఓవర్లో బీభత్సం చూశారా..?



రాజస్థాన్ రాయల్స్ సరికొత్త చరిత్ర సృష్టించింది. గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న హై-వోల్టేజ్ క్వాలిఫైయర్-2 పోరులో ఆ జట్టు మిడిలార్డర్ బ్యాటర్ డొనొవా ఫెర్రీరా ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. మైదానంలోకి వచ్చిన క్షణం నుంచే ప్రత్యర్థి బౌలర్లపై నిర్దయాత్మకంగా విరుచుకుపడి, కేవలం 11 బంతుల్లోనే అసాధ్యమనే స్ట్రైక్ రేట్‌తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు.

ముల్లాన్‌పూర్‌ను వణికించిన సిక్సర్ల వేట..

ముల్లాన్‌పూర్ వేదికగా సాగుతున్న ఈ కీలక సమరంలో రాజస్థాన్ రాయల్స్ భారీ స్కోరు సాధించడంలో డొనొవా ఫెర్రీరా ఆడిన ఇన్నింగ్స్ అత్యంత కీలకంగా మారింది. ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లలో క్రీజులోకి వచ్చిన ఈ దక్షిణాఫ్రికా విధ్వంసకర ఆటగాడు గుజరాత్ బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. స్టేడియం నలుమూలలా బంతిని సరిహద్దులు దాటించాడు. కేవలం 11 బంతులు మాత్రమే ఎదుర్కొన్న ఫెరీరా, ఏకంగా 345.45 స్ట్రైక్ రేట్‌తో 38 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇందులో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించి స్టేడియంలోని అభిమానులను ఉర్రూతలూగించాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్ సాయంతోనే రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 214 పరుగుల భారీ స్కోరును అందుకోగలిగింది. రాయల్స్ చరిత్రలోనే ఆల్‌టైమ్ రికార్డు..ఈ అద్భుత ఇన్నింగ్స్ ద్వారా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఒక సరికొత్త మైలురాయి నమోదైంది. ఒకే ఇన్నింగ్స్‌లో కనీసం పది బంతులు ఎదుర్కొని అత్యధిక స్ట్రైక్ రేట్ నమోదు చేసిన రాయల్స్ బ్యాటర్‌గా డొనొవా ఫెర్రీరా అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. విశేషం ఏమిటంటే, ఈ సీజన్‌లోనే ఢిల్లీపై కేవలం 14 బంతుల్లో 47 పరుగులు చేసిన రికార్డు కూడా ఇతడి పేరిటే ఉంది. తాజాగా గుజరాత్‌పై చేసిన 345.45 స్ట్రైక్ రేట్ ఇన్నింగ్స్‌తో తన పాత రికార్డును తనే తిరగరాశాడు. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ సన్‌రైజర్స్‌పై నెలకొల్పిన రికార్డును సైతం ఫెరీరా ఈ ఇన్నింగ్స్‌తో అధిగమించడం విశేషం. బౌలర్ల గుండెల్లో వణుకు.. డగౌట్‌లో హర్షాతిరేకాలు..

ఫెరీరా బ్యాట్ ఝుళిపిస్తున్నంత సేపు గుజరాత్ టైటాన్స్ కెప్టెన్, బౌలర్లు ఏం చేయాలో పాలుపోక తలలు పట్టుకున్నారు. యార్కర్లు, స్లో బాల్స్ వేసినా ఫలితం లేకుండా పోయింది. ప్రతి బంతిని మైదానం బయట పడేయడమే లక్ష్యంగా అతడు సాగించిన బ్యాటింగ్ విన్యాసాలు చూసి రాజస్థాన్ రాయల్స్ డగౌట్ మొత్తం లేచి నిలబడి చప్పట్లతో అభినందించింది. డెత్ ఓవర్లలో ఇలాంటి ఒక ఫినిషర్ దొరకడం జట్టుకు కొండంత బలాన్ని ఇచ్చిందని క్రికెట్ విశ్లేషకులు కొనియాడుతున్నారుచివరి ఓవర్లలో డొనొవా ఫెర్రీరా సృష్టించిన ఈ సునామీ ఇన్నింగ్స్ మ్యాచ్ ఫలితాన్ని శాసించేలా కనిపిస్తోంది. క్వాలిఫైయర్ వంటి అత్యంత ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లో ఇలాంటి విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడటం అతడి మానసిక దృఢత్వానికి నిదర్శనం. ఈ భారీ స్కోరుతో రాజస్థాన్ రాయల్స్ ఫైనల్ వైపు ధీమాగా అడుగులు వేస్తోంది.

# చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ

ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ సరికొత్త రికార్డులతో దూసుకుపోతున్నాడు. తాజా మ్యాచ్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన ఈ యువ సంచలనం, ఈ సీజన్‌లో ఏకంగా 700 పరుగుల మైలురాయిని అధిగమించి చరిత్ర పుటల్లోకెక్కాడు. దీంతో స్టేడియం మొత్తం సూర్యవంశీ నినాదాలతో హోరెత్తిపోయింది. రికార్డులేటలో వైభవ్.. రాయల్స్ ఇన్నింగ్స్‌కు కొండంత అండ!ఈ సీజన్ ప్రారంభం నుండి ప్రత్యర్థి బౌలర్లకు సింహస్వప్నంగా మారిన వైభవ్ సూర్యవంశీ, మరో కీలక పోరులో తన అద్భుత ఫామ్‌ను నిలబెట్టుకున్నాడు. క్రీజులోకి వచ్చిన క్షణం నుంచే మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 14 బంతుల్లోనే 27 పరుగులు చేసి రాయల్స్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఇందులో ఒక భారీ సిక్సర్, ఆకట్టుకునే బౌండరీలతో అభిమానులను కంటినిండా అలరించాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్ ద్వారానే ఈ ఏడాది ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 700 పరుగుల మైలురాయిని అందుకున్న అత్యంత పిన్న వయస్కుడిగా వైభవ్ సరికొత్త చరిత్రను లిఖించాడు. క్రీజులో జడేజా, సూర్యవంశీ జోరు.. ఊపందుకున్న స్కోరు బోర్డు

ప్రారంభంలోనే ధ్రువ్ జురెల్ (7) వికెట్ కోల్పోయి కాస్త ఒత్తిడిలో పడ్డ రాజస్థాన్ రాయల్స్‌ను వైభవ్ సూర్యవంశీ, రవీంద్ర జడేజా జోడీ అద్భుతంగా ఆదుకుంది. వీరిద్దరూ కలిసి కేవలం 15 బంతుల్లోనే 40 పరుగుల మెరుపు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఒకవైపు వైభవ్ దూకుడుగా ఆడుతుంటే, మరోవైపు సీనియర్ ఆటగాడు రవీంద్ర జడేజా 4 బంతుల్లో 9 పరుగులు చేసి అతనికి చక్కని సహకారాన్ని అందించాడు. దీంతో పవర్‌ప్లే ముగిసే సమయానికి రాజస్థాన్ రాయల్స్ 4.2 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 49 పరుగులు చేసి పటిష్ట స్థితికి చేరుకుంది. నాలుగో ఓవర్లో వైభవ్ కొట్టిన సిక్సర్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. మైదానంలో విషాదం.. మహ్మద్ సిరాజ్‌కు తీవ్ర గాయం!

మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగుతున్న తరుణంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇన్నింగ్స్ ఐదో ఓవర్ వేస్తున్న సమయంలో స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ ఓవర్లో రెండో బంతి వేసిన అనంతరం సిరాజ్ మైదానంలోనే నొప్పితో విలవిలలాడాడు. ఫిజియోలు వచ్చి పరీక్షించినప్పటికీ నొప్పి తీవ్రత ఎక్కువగా ఉండటంతో అతను బౌలింగ్ నిలిపివేసి మైదానాన్ని వీడాల్సి వచ్చింది. గాయపడే సమయానికి సిరాజ్ 2.2 ఓవర్లలో 28 పరుగులిచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. సిరాజ్ గాయంతో బెంగళూరు జట్టు ఒక్కసారిగా డిఫెన్స్‌లో పడిపోయింది.




# కెప్టెన్సీకి రిషబ్ పంత్ గుడ్ బై.. ఐపీఎల్ 2026లో చెత్త ప్రదర్శనే కారణమా



ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డు సృష్టించిన టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ప్రస్తుత సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఘోర వైఫల్యానికి బాధ్యత వహిస్తూ ఆయన జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. పంత్ అభ్యర్థనను ఫ్రాంచైజీ యాజమాన్యం కూడా తక్షణమే ఆమోదించింది. లక్నో ఘోర వైఫల్యం.. పంత్ షాకింగ్ నిర్ణయం..

ఐపీఎల్ 2026 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ప్రదర్శన అత్యంత నిరాశాజనకంగా సాగింది. టోర్నీ ఆరంభం నుంచి వరుస పరాజయాలతో సతమతమైన లక్నో జట్టు, పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానంతో ఈ సీజన్‌ను ముగించింది. ఆడిన 14 మ్యాచ్‌లలో కేవలం 4 మ్యాచ్‌లలో మాత్రమే విజయం సాధించి, 8 పాయింట్లతో అట్టడుగున నిలిచింది. ఈ ఘోర పరాభవానికి నైతిక బాధ్యత వహిస్తూ, కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నట్లు రిషబ్ పంత్ యాజమాన్యానికి తెలియజేశాడు. పంత్ తీసుకున్న ఈ హఠాత్ నిర్ణయాన్ని గౌరవిస్తూ, అతనిని బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్లు లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ అధికారికంగా ప్రకటించింది. బ్యాటింగ్‌లోనూ నిరాశ పరిచిన స్టార్ ప్లేయర్..రిషబ్ పంత్ కేవలం కెప్టెన్‌గానే కాకుండా, బ్యాటర్‌గా కూడా ఈ సీజన్‌లో తీవ్రంగా నిరాశపరిచారు. మైదానంలో సిక్సర్లు, ఫోర్లతో విరుచుకుపడే పంత్, ఈసారి లక్నో తరపున ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. మొత్తం 14 మ్యాచ్‌లాడిన ఆయన 138.05 స్ట్రైక్ రేట్‌తో కేవలం 312 పరుగులు మాత్రమే చేయగలిగాడు. పంత్ ఫామ్ కోల్పోవడం కూడా జట్టు పరాజయాలపై తీవ్ర ప్రభావం చూపింది. 2025 మెగా వేలంలో ఏకంగా రూ. 27 కోట్ల రికార్డు ధర వెచ్చించి లక్నో జట్టు పంత్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఆయన నాయకత్వంలో గడిచిన రెండు సీజన్లలో లక్నో వరుసగా ఏడో స్థానం, ఆ తర్వాత పదో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

# పసిడి ప్రియులకు షాక్.. మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు.



బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు నాన్ స్టాప్‌గా పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల రేట్లు రికార్డు స్థాయికి చేరుకుని.. ఆ తర్వాత క్రమంగా దిగివచ్చాయి.. ఈ క్రమంలోనే బంగారం, వెండి ధరలు మళ్లీ షాకిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, డిమాండ్ నేపథ్యంలో బంగారం, వెండి ధరలు గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా పెరిగిన విషయం తెలిసిందే. శుక్రవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. ఒక్కరోజే 1600 మేర ధర పెరిగింది. అయితే.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. శనివారం (మే 30, 2026 ) ఉదయం ఆరు గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములపై రూ. 10 మేర పెరిగి, రూ.1,57,650 గా ఉంది. 22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములపై రూ.10 పెరిగి.. రూ.1,44,510 గా ఉంది. వెండి కిలోపై రూ.100 మేర పెరిగి.. రూ.2,80,100 గా ఉంది. అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా.. హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,57,650, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,44,510 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,90,100 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,57,650, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,44,510 ఉంది. వెండి కిలో ధర రూ.2,90,100 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,57,650, 22 క్యారెట్ల ధర రూ.1,44,660 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,80,100 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,57,650, 22 క్యారెట్ల ధర రూ.1,44,510 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,80,100 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,59,290, 22 క్యారెట్ల ధర రూ.1,46,010 ఉంది. వెండి కిలో ధర రూ.2,90,100 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,57,650, 22 క్యారెట్ల ధర రూ.1,44,510 ఉంది. వెండి కిలో ధర రూ.2,80,100 లుగా ఉంది.

కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# పెట్రోల్ బంకుల్లో కొత్త మార్పులు ఆ ఇంధనం కూడా అందుబాటులోకి




ఇంధన దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు, దేశంలో ఇంధన నిల్వలను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ పంపుల్లో కొత్త పెట్రోలియం ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురానుంది. పెట్రోల్ బంకుల్లో ఇథనాల్ మిశ్రమ పెట్రోల్‌ను ప్రవేశపెట్టనుంది. వాహనం రకాన్ని బట్టి వివిధ రకాల ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ బ్రాండ్లను తీసుకానుంది. ఙు20, ఙు22, ఙు25, ఙు30 వంటి అనేక ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ బ్రాండ్‌లను తీసుకురావాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ముడి చమురు దిగుమతులకు సంబంధించి ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడం, స్వచ్ఛమైన ఇంధనాన్ని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రభుత్వ రంగ చమురు సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియంలతో పాటు ప్రైవేట్ కంపెనీలైన జియో-బిపి, నయారా ఎనర్జీ, షెల్ కంపెనీలు అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని అధికారులకు కేంద్రం ఆదేశాలు కూడా జారీ చేసింది. పెట్రోల్ బంకుల వద్ద ప్రత్యేక లేబుల్ఇథనాల్ కలిపిన పెట్రోల్‌ను గుర్తించేందుకు పెట్రోల్ బంకుల వద్ద ప్రత్యేక లేబుల్ ఇస్తారు. అలాగే ఇంధనానికి కలిపిన ఇథనాల్ పరిమాణాన్ని డిస్పెన్సర్ స్పష్టంగా సూచిస్తుంది. దీంతో వినియోగదారులు తమ వాహనానికి అవసరమైన సరైన రకాన్ని ఎంచుకోవచ్చు. ప్రస్తుతం దేశంలోని చాలా పెట్రోల్ పంపులలో ఙు20 పెట్రోల్ అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. దేశంలో ఇథనాల్ ఉత్పత్తి ఇప్పుడు ఎక్కువగా ఉంది. భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు వినియోగదారుగా ఉండగా.. అధిక భాగాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల క్రమంలో ఇథనాల్‌ను ప్రత్యామ్నాయ మార్గంగా ప్రభుత్వం భావిస్తోంది. ఇథనాల్ కార్బన్ ఉద్గారాలను కూడా గణనీయంగా తగ్గించింది. ఇక మైలేజ్, ఇంజిన్ విషయానికొస్తే.. అధిక ఇథనాల్ శాతం ఉన్న పెట్రోల్ వాడితే మైలేజ్, ఇంజిన్ పనితీరు నెమ్మదిస్తుందనే ఆందోళనలు ఉన్నాయి. అయినప్పటికీ ఙు20 వంటి ఇంధనాలు వాహనం పికప్‌ను మెరుగుపరుస్తాయని, మైలేజ్‌పై పెద్దగా ప్రభావం చూపవని ప్రభుత్వం చెబుతోంది. బ్రెజిల్‌లో మాదిరిగా భవిష్యత్తులో భారతదేశంలోని వినియోగదారులు తమ అవసరాలకు తగినట్లుగా వివిధ ఇథనాల్ మిశ్రమాలతో కూడిన పెట్రోల్‌ను ఎంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. తగ్గనున్న దిగుమతులుపెట్రోల్‌పై ఆధారపటాన్ని తగ్గించడం వల్ల దిగుమతి చేసుకోవడం తగ్గుతుంది. దీని వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా లాభం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితుల క్రమంలో ఎలాంటి ఇబ్బందులు కర్షిడా ఉండవు. ముడి చమురు ధరలు పెరిగినా భారత్‌పై దాని ప్రభావం తక్కువగా ఉంటుంది. దీంతో పెట్రోల్, డీజిల్‌కు ప్రత్యామ్నాయ మార్గాల కోసం ప్రభుత్వం అన్వేషిస్తోంది.

# బ్యాంక్ అకౌంట్ ఉన్నవాళ్లకు గుడ్ న్యూస్.. ఆర్బీఐ కీలక ఆదేశాలు.. ఇక ఆ బాధ ఉండ




డిజిటల్ బ్యాంకింగ్ యుగంలో మన చేతిలో మొబైల్ ఉంటే చాలు.. బ్యాంకింగ్ పనులన్నీ చిటికెలో పూర్తవుతాయి. అయితే ఈ సౌలభ్యంతో పాటు కొన్ని ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంక్ యాప్‌లు, వెబ్‌సైట్ల రూపకల్పనలో వినియోగదారులను తప్పుదారి పట్టించే డార్క్ ప్యాటర్న్స్ పట్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి మోసపూరిత విధానాలకు స్వస్తి పలకాలని బ్యాంకులకు గడువు విధించింది. ఏమిటీ డార్క్ ప్యాటర్న్స్బ్యాంకింగ్ సేవలను వాడుకునేటప్పుడు మనకు తెలియకుండానే అదనపు ఛార్జీలు పడటం, అవసరం లేని ఇన్సూరెన్స్ లేదా సర్వీసులను పదేపదే పాప్ అప్‌ల ద్వారా చూపించడం, క్లిష్టమైన నిబంధనలతో గందరగోళానికి గురిచేయడం వంటి వాటిని డార్క్ ప్యాటర్న్స్ అంటారు. ఇవి వినియోగదారులను తప్పుదోవ పట్టించి, డబ్బులు ఖర్చు పెట్టేలా చేస్తాయి. ఆర్‌బీఐ కీలక ఆదేశాలు.. 2026 జూలై డెడ్ లైన్వినియోగదారుల ప్రయోజనాలను రక్షించడానికి ఆర్‌బీఐ రెస్పాన్సిబుల్ బిజినెస్ కండక్ట్ అమెండ్మెంట్ డైరెక్షన్ 2026 ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసింది. బ్యాంకులు తమ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లలో ఉన్న అన్ని రకాల డార్క్ ప్యాటర్న్స్‌ను 2026 జూలై నాటికి పూర్తిగా తొలగించాలి. ఆర్థిక ఉత్పత్తులను ప్రచారం చేసేటప్పుడు వినియోగదారులను తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయకూడదు. ఏదైనా కొత్త సేవను అందించే ముందు లేదా అదనపు ఛార్జీ విధించే ముందు వినియోగదారుడి నుండి స్పష్టమైన అనుమతి తీసుకోవడం తప్పనిసరి. వినియోగదారులకు కలిగే లాభాలు:తాము తీసుకునే సేవలు, వాటి ఛార్జీల గురించి పూర్తి అవగాహన ఏర్పడుతుంది. తెలియకుండా జరిగే లావాదేవీలు ఆగిపోతాయి. పారదర్శకమైన విధానాల వల్ల బ్యాంకింగ్ వ్యవస్థపై కస్టమర్ల విశ్వాసం పెరుగుతుంది. ఈ నిర్ణయం డిజిటల్ బ్యాంకింగ్‌ను మరింత సురక్షితంగా, బాధ్యతాయుతంగా మార్చనుంది. వినియోగదారులు కూడా బ్యాంకింగ్ యాప్‌లను ఉపయోగించేటప్పుడు నిబంధనలను జాగ్రత్తగా చదవడం మంచిది.

ఆదివారం,
మే, 31, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# బ్యాడ్ లక్ బ్యూటీకి ఛాన్స్ ఇచ్చిన డైరెక్టర్



ఒకప్పుడు దక్షిణాది, బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో 'లక్కీ సుందరి'గా పేరు సంపాదించుకున్న హీరోయిన్ పూజా హెగ్డే. కానీ ఇప్పుడు ఆమె స్వర్ణయుగం ఇప్పుడు ముగిసినట్లు కనిపిస్తోంది. ఇటీవలి సంవత్సరాలలో ఆ హీరోయిన్ నటించిన చిత్రాలు దక్షిణాది, బాలీవుడ్ రెండింటిలోనూ వరుస పరాజయాలను చవిచూశాయి . పెద్ద పెద్ద సూపర్‌స్టార్లతో స్క్రీన్ పంచుకున్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద విజయం ఆమెకు ఒక కలగా మిగిలిపోయింది. ఆమె హిందీ సినిమాల ద్వారా విజయం సాధించాలని ఆశిస్తోంది.ఆమె మరెవరో కాదు పూజా హెగ్డే. 2021లో వచ్చిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్' సినిమాతో ఆమెకు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. ఆ తర్వాత 'రాధే శ్యామ్', ఆచార్య, బీస్ట్, కిసీ కా భాయ్ కిసీ కీ జాన్, సర్కస్, 'దేవా', 'రెట్రో' సినిమాలు డిజాస్టర్స్ అయ్యాయి. ఇంకా ఇటీవల విజయ్ సరసన ఆమె నటించిన 'జన నాయగన్' విడుదల ఇంకా చిక్కుల్లోనే ఉంది. అలా, పూజా హెగ్డే చేయి చాచిన ప్రతీదీ బంగారంగా మారిన ఆ రోజులు పోయాయి.ఆమె మరెవరో కాదు పూజా హెగ్డే. 2021లో వచ్చిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్' సినిమాతో ఆమెకు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. ఆ తర్వాత 'రాధే శ్యామ్', ఆచార్య, బీస్ట్, కిసీ కా భాయ్ కిసీ కీ జాన్, సర్కస్, 'దేవా', 'రెట్రో' సినిమాలు డిజాస్టర్స్ అయ్యాయి. ఇంకా ఇటీవల విజయ్ సరసన ఆమె నటించిన 'జన నాయగన్' విడుదల ఇంకా చిక్కుల్లోనే ఉంది. అలా, పూజా హెగ్డే చేయి చాచిన ప్రతీదీ బంగారంగా మారిన ఆ రోజులు పోయాయివరుస వైఫల్యాలతో సతమతమవుతున్న పూజా హెగ్డే, ఇప్పుడు 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' చిత్రం అవకాశం అందుకుంది. ఈ ప్రాజెక్ట్ ఒక పెద్ద ఆశాకిరణంగా నిలిచింది. ఈ సినిమాతో ఆమె తన పరాజయాల పరంపరకు బ్రేక్ వేయడానికి సిద్ధమవుతోంది. డేవిడ్ ధావన్ దర్శకత్వంలో,

# నాకు ఇష్టమైన నటుడు అతడే



దర్శకుడు హను రాఘవపూడి నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై తన ప్రశంసలను కురిపించారు. జూనియర్ ఎన్టీఆర్ ను "సునామీ" వంటి నటుడు అని అన్నారు. ఆయనతో ఇప్పటివరకు సినిమా చేయకపోవడానికి ప్రధాన కారణం సరైన కథ కుదరకపోవడమేనని వెల్లడించారు. జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి పనిచేయాలని తనకు చాలా ఆసక్తి ఉందని, ఆయనతో అప్పుడప్పుడూ కలుస్తూ ఉంటానని తెలిపారు. ఇప్పటివరకు కథ చర్చల దశకు రాలేదని పేర్కొన్నారు.ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ ఎంతో బిజీగా ఉన్నారని కూడా హను తెలిపారు. సీతారామం సినిమా విజయవంతమైన తర్వాత జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల్లో తమ కాంబినేషన్ పై ఆసక్తి విపరీతంగా పెరిగిందని హను రాఘవపూడి అంగీకరించారు. "హను గారు స్టేట్మెంట్లు ఇస్తాడు కానీ మా హీరోకి కథ చెప్పడండి" అని అభిమానులు తనను ప్రశ్నించినట్లు చెప్పారు. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ ఎంతో బిజీగా ఉన్నారని కూడా హను తెలిపారు. సీతారామం సినిమా విజచారు. జూనియర్ ఎన్టీఆర్ ఒక నటుడిగా పూర్తి భిన్నమైన స్థాయిలో ఉన్నారని, ఆయన సామర్థ్యం భౌతికం లేదా స్టార్ డమ్ కు సంబంధించినది కాదని స్పష్టం చేశారు.జూనియర్ ఎన్టీఆర్ ఆయన అని ప్రశ్నించారు. పురాణం, జానపదం, యాక్షన్, వినోదం, కామెడీ వంటి అన్ని రకాల పాత్రలను చేయగలడని అన్నారు. దివంగత నటుడు ఎన్టీ హను రాఘవపూడి వెల్లడించారు. ప్రస్తుతానికి వాటిని ఇంకా ఆలోచించలేదని పేర్కొన్నారు. అద్భుతమైన సమతుల్యతతో డైలాగులను చెప్పగలిగే అతి తక్కువ మంది హీరోలలో జూనియర్ ఎన్టీఆర్ ఒకరని ప్రశంసించారు. వేటూరి కూడా జూనియర్ ఎన్టీఆర్ ఫోనెటిక్స్ బాగా పలుకుతాడని చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. తనకు జూనియర్ ఎన్టీఆర్ తో చేయాలనిపించిన కథలు, ఆలోచనలు చాలా ఉన్నాయని, అయితే అవి కేవలం ఆలోచనల దశలోనే ఉన్నాయని, పూర్తి స్క్రిప్ట్ గా మారలేదని హను రాఘవపూడి వెల్లడించారు. ప్రస్తుతానికి వాటిని ఇంకా ఆలోచించలేదని పేర్కొన్నారు.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు.. నెట్టింట సెగలు రేపుతున్న టాలీవుడ్ హీరోయిన్..



సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఈ తరం యువతకు సరికొత్త అవకాశాలను తెచ్చిపెడుతున్నాయి. కేవలం తమలోని టాలెంట్‌తో డిజిటల్ దునియాను ఏలి, ఆ తర్వాత వెండితెర, బుల్లితెరలపై స్టార్‌లుగా మారిన వారు చాలా మంది ఉన్నారు. ఆ కోవలోకే వస్తుంది అందాల యాంకర్ దీపిక పిల్లి . టిక్‌టాక్ వీడియోలతో కెరీర్ ప్రారంభించి, ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ యాంకర్‌లలో ఒకరిగా, నటిగా ఈ బ్యూటీ దూసుకుపోతోంది. దీపిక పిల్లి మొదట టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ ద్వారా విపరీతమైన పాపులారిటీని సంపాదించుకుంది. ముఖ్యంగా తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, చలాకీతనం , డాన్స్ వీడియోలతో లక్షలాది మంది ఫాలోవర్లను సొంతం చేసుకుంది. సోషల్ మీడియాలో ఆమెకు ఉన్న ఈ విపరీతమైన క్రేజ్ బుల్లితెర మేకర్స్ దృష్టిని ఆకర్షించింది. దాంతో ప్రముఖ డ్యాన్స్ రియాలిటీ షో 'ఢీ'లో ఒక టీమ్ లీడర్‌గా వ్యవహరించే గోల్డెన్ ఛాన్స్ దక్కించుకుంది. ఈ షోతో దీపిక పిల్లి అనే పేరు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి ఇంట్లోనూ మార్మోగిపోయింది.

దీపిక పిల్లి మొదట టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ ద్వారా విపరీతమైన పాపులారిటీని సంపాదించుకుంది. ముఖ్యంగా తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, చలాకీతనం , డాన్స్ వీడియోలతో లక్షలాది మంది ఫాలోవర్లను సొంతం చేసుకుంది. సోషల్ మీడియాలో ఆమెకు ఉన్న ఈ విపరీతమైన క్రేజ్ బుల్లితెర మేకర్స్ దృష్టిని ఆకర్షించింది. దాంతో ప్రముఖ డ్యాన్స్ రియాలిటీ షో 'ఢీ'లో ఒక టీమ్ లీడర్‌గా వ్యవహరించే గోల్డెన్ ఛాన్స్ దక్కించుకుంది. ఈ షోతో దీపిక పిల్లి అనే పేరు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి ఇంట్లోనూ మార్మోగిపోయింది. కేవలం బుల్లితెర షోలకు మాత్రమే పరిమితం కాకుండా, దీపిక పిల్లి తన గ్లామరస్ ఫొటోషూట్‌లతో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. దీపిక పిల్లి షేర్ చేసే సరికొత్త లుక్స్, స్టన్నింగ్ ఫోటోలు సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతుంటాయి. అటు మోడరన్ వెస్ట్రన్ దుస్తులలోనైనా, ఇటు పద్ధతైన సాంప్రదాయ చీరకట్టులోనైనా ఆమె చూపించే



# థియేటర్లలో కుర్రాళ్లకు తెగ నచ్చేసిన సినిమా.. 3 వారాలకే ఓటీటీలోకి విలేజ్ లవ్ డ్రామా.

మేము ఫేమస్ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో ఓవర్ నైట్ స్టార్ అయ్యాడు సుమంత్ ప్రభాస్. పక్కా విలేజ్ ఫ్యామిలీ డ్రామాతో అడియన్స్ ముందుకు వచ్చి తన నటన, కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను మెప్పించాడు. ఇటీవల ఆయన ప్రధాన పాత్రలో నటించిన మరో విలేజ్ లవ్ స్టోరీ గోదారి గట్టుపైన. మే 8న థియేటర్లలో విడుదలైన ఈమూవీకి యూత్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రానికి సుభాష్ చంద్ర దర్శకత్వం వహించగా.. జగపతి బాబు, లైలా ముఖ్య పాత్రలు పోషఇంచారు. అలాగే ఇందులో నిధి ప్రదీప్ కథానాయికగా నటించింది. థియేటర్లలో విడుదలైన మూడు వారాలకే ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రస్తుతం ఈ మూవీ ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతుంది. ఎలాంటి ప్రకటన, ప్రచారం లేకుండా సడెన్ గా ఓటీటీలో సందడి చేస్తుంది ఈ విలేజ్ డ్రామా.కథ విషయానికి వస్తే.. రాజు (సుమంత్ ప్రభాస్) అనే ఆటో డ్రైవర్ తన చెల్లి స్నేహితురాలు మాయ (నిధి ప్రదీప్) అనే అమ్మాయిని ప్రేమిస్తాడు. కానీ మాయ తండ్రి శ్యాంబాబు (జగపతి బాబు) ఒక సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తుంటాడు. అయినప్పటికీ తన కూతురిని ఉన్నత స్థాయిలో ఉన్నవాడికే ఇచ్చి పెళ్లి చేయాలని కోరుకుంటాడు. తన కూతురు ఒక ఆటో డ్రైవర్ ను ప్రేమించిందని తెలిశాక శ్యాంబాబు ఏం చేశాడు.. ? రాజు జీవితంలో ఎలాంటి పరిస్థితులు వచ్చాయి.. ?చివరకు రాజు, నిధిల ప్రేమకు శ్యాంబాబు అంగీకరిస్తాడా ? అనేది సినిమా.ఆద్యంతం కామెడీ టైమింగ్, పక్కా పల్లెటూరి స్టోరీతో ఈ సినిమా కథ సాగుతుంది. మేము ఫేమస్ తర్వాత చాలా కాలం గ్యాప్ తీసుకున్న సుమంత్ ప్రభాస్ ఇప్పుడు గోదారి గట్టుపైన సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది.

# అప్పుడు చిరు రాజ్ కుమార్.. ఇప్పుడు చరణ్ శివన్న.



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటేస్ట్ మూవీ పెద్ది. డైరెక్టర్ బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్టులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. పక్కా మాస్ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో జగపతి బాబు, కన్నడ నటుడు శివరాజ్ కుమార్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇదివరకు విడుదలైన సాంగ్స్ యూట్యూబ్ లో దూసుకుపోతున్నాయి. మరోవైపు ట్రైలర్, టీజర్ సినిమాపై హైప్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రాన్ని జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో కొద్ది రోజులుగా దేశంలోని పలు ప్రధాన నగరాల్లో పెద్ది ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు మేకర్స్. తాజాగా చరణ్, శివన్న కలిసిన ఓ ఫోటో ఇప్పుడు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఆ ఫోటో చూసి ఒకప్పుడు చిరంజీవి , కన్నడ హీరో కంఠీరవ రాజ్ కుమార్ అనుబంధం గురించి మాట్లాడుకుంటున్నారు.టాలీవుడ్ హీరో చిరంజీవి, కన్నడ కంఠీరవ రాజ్ కుమార్ మధ్య మంచి అనుబంధం ఉందన్న విషయం తెలిసిందే. మొదటి నుంచి రెండు కుటుంబాల మధ్య మంచి స్నేహం కొనసాగుతుంది. అయితే గతంలో రాజ్‌కుమార్ కుటుంబానికి చెందిన శ్రీ వజ్రేశ్వరీ కంబైన్స్ నిర్మాణ సంస్థ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కంఠీరవ రాజ్ కుమార్, చిరంజీవి ఇద్దరూ ఆప్యాయంగా కలుసుకున్నారు. ఇక ఇప్పుడు చరణ్ నటిస్తున్న పెద్ది చిత్రంలో కంఠీరవ రాజ్ కుమార్ కుమారుడు శివరాజ్ కుమార్ కీలకపాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో చిరంజీవి, రాజ్ కుమార్ కలిసిన ఫోటోను చూపిస్తూ దానిని రీక్రియేట్ చేయాలని సదరు హోస్ట్ రిక్వెస్ట్ చేశారు. దీంతో శివన్న చరణ్ ను హాగ్ చేసుకుని ఆయనపై ఉన్న ప్రేమను వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన స్టిల్స్ ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి.ఇదిలా ఉంటే.. రాజ్ కుమార్ హీరోగా 1974లో వచ్చిన భక్త కుంబార చిత్రంలో జాన్వీ కపూర్ తల్లి శ్రీదేవి బాలనటిగా నటించారు. ఇప్పుడు శివరాజ్ కుమార్, రామ్ చరణ్, జాన్వీ కపూర్ కలిసి పెద్ది చిత్రంలో నటించడం విశేషం. ప్రస్తుతం ఈ సినిమాపై విపరీతమైన అంచనాలు నెలకొన్నాయి.

# రాఘవ లారెన్స్ ఫ్యామిలీని ఎప్పుడైనా చూశారా



కోలీవుడ్ , టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు రాఘవ లారెన్స్. నటుడిగా, డ్యాన్స్ మాస్టర్ గా, దర్శకుడిగా రాఘవ లారెన్స్ ఇండస్ట్రీలో పాపులర్ అయ్యారు. సాధారణంగా తన సినిమాలతో, అద్భుతమైన డ్యాన్స్ మూమెంట్స్‌తో ప్రేక్షకులను అలరించే లారెన్స్, వ్యక్తిగత విషయాల్లో చాలా నిరాడంబరంగా ఉంటారు. ఓవైపు సినిమాల్లో నటించడం.. మరోవైపు సామాజిక సేవ చేయడంలో బిజీగా ఉంటారు. ఇప్పటివరకు ఎంతో మందికి తనవంతు సాయం చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. తాజాగా ఆయన తన భార్య లతతో కలిసి ఉన్న కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలను చూసిన అభిమానులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున షేర్ చేస్తూ ఆసక్తికరమైన కామెంట్స్ చేస్తున్నారు.రాఘవ లారెన్స్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. డ్యాన్స్ మాస్టర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించిన ఆయన, తన కష్టంతో, ప్రతిభతో నటుడిగా, దర్శకుడిగా ఎదిగారు. 1999లో వచ్చిన 'స్పీడ్ డ్యాన్సర్' అనే తెలుగు సినిమాతో ఆయన హీరోగా పరిచయమయ్యారు. ఆ తర్వాత తమిళంలో 'ఉన్నై కొడు ఎన్నై తరువేన్' వంటి సినిమాలతో తమిళంలో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా 'ముని' సినిమాతో దర్శకుడిగా మారి, ఆ తర్వాత 'కాంచన' సిరీస్‌తో హారర్-కామెడీ చిత్రాలకు ట్రెండ్ సెట్టర్‌గా నిలిచారు. ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను అందుకున్నాయి.సినిమా రంగంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, లారెన్స్ తన కుటుంబానికి సమయం కేటాయిస్తుంటారు. తాజాగా బయటకు వచ్చిన ఫోటోలలో లారెన్స్, ఆయన భాలారెన్స్, ఆయన భార్య లత ఎంతో సంతోషంగా కనిపిస్తున్నారు. ఇన్నాళ్లూ ఎక్కువగా బయట కనిపించని లారెన్స్ భార్య ఫోటోలను చూసిన అభిమానులు,ర్య లత ఎంతో సంతోషంగా కనిపిస్తున్నారు. ఇన్నాళ్లూ ఎక్కువగా బయట కనిపించని లారెన్స్ భార్య ఫోటోలను చూసిన అభిమానులు, వారిద్దరి జంటను చూసి మురిసిపోతున్నారు. ప్రస్తుతం లారెన్స్ చేతిలో వరుస సినిమాలు ఉన్నాయి. ఆయన చివరగా పి.వాసు దర్శకత్వంలో 'చంద్రముఖి 2' కనిపించారు. తాజాగా లారెన్స్ పెళ్లి రోజు కావడంతో ఫ్యాన్స్ ఈ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు

Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangana - 509209, Publisher, Owner And Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com Ph 9441946907